ఆదివారం

ప్రజాశక్తి

మార్చి 24, 2002

ఎండలు మండుతున్నాయ్ !
గొంతులు ఎండుతున్నాయ్ !!

హ్యాపీ బర్త్‌డే

ఎస్.కె. ఒబైద 4సం॥, 25.3.1998,
అష్మరున్నీసాబేగం, షబ్బీర్ అహ్మద్, బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు జిల్లా.

వి. త్రిశూల్ 2సం॥, 26.3.2000,
హారతి, శ్రీనివాసరావు క్రీష్ణలంక, విజయవాడ.

వడ్డె వినయ్‌కుమార్ 2సం॥, 28.3.2000,
వడ్డె సులోచన, గణేష్ కోటగిరి, నిజామాబాద్.

చిప్పాడ ఓంకార్ 1సం॥, 29.3.2001,
చిప్పాడ ఇందిర, గోపి, కురుసాం, విజయనగరం జిల్లా

ఉప్పాడ సాయి 4సం॥, 29.3.1998,
లలిత, అప్పల నాయుడు ఇలిసిపురం, శ్రీకాకుళం.

జక్కా నవనీత 5సం॥, 29.3.1997,
ప్రసూనాదేవి, లక్ష్మయ్య శాంతినగర్, ధర్మవరం

జక్కా జయశ్రీ 2సం॥, 30.3.2000,
ప్రసూనాదేవి, లక్ష్మయ్య శాంతినగర్, ధర్మవరం

ఆర్. ప్రియాంక 8సం॥, 30.3.1994,
లత, వెంకటేసులు పాతగుంతకల్లు, గుంతకల్లు

గుమ్మాల లావణ్య 4సం॥, 30.3.1998,
ఈశ్వరి, కొండలరావు దొండపర్తి, విశాఖ

ప్రియ 2సం॥, 30.3.2000,
సంయుక్త, పద్మనాభం గోపాలపట్నం, విశాఖ

అఖిల్ 1సం॥, 30.3.2001,
లావణ్య, శ్రీనివాసచారి చేవేళ్ళ, రంగారెడ్డి జిల్లా



ఎ. క్రిష్ణమోహన చక్రవర్తి (భాను) (సోదరునితో) 2సం॥,
30.3.2000, సునీత, మల్లేష్ మంచాల, రంగారెడ్డి జిల్లా

రమావత్ ఆంజనేయులు 1సం॥, 28.3.2001,
చిన్నబాయి, రాముల్ నాయక్, బండతండా, మహబూబ్‌నగర్

గంటా ఆశ్లేష పృథ్వీరాజ్ 4సం॥, 28.3.1998,
నీలారాణి, కృష్ణంరాజు మక్కపేట, కృష్ణాజిల్లా.

డరాలకు ఎక్కువ శ్రమ కలిగి తలనొప్పి కూడా స్తుంది. కూలింగ్ కళ్లజోడు వాడడం వల్ల ఈ సమస్య చాలా వరకూ ఉండదు. కూలింగ్ కళ్లజోడు పెట్టుకుని కూడా సూర్యుడ్ని తదేకంగా చూడకూడదు. దాని వలన కంటి చూపు దెబ్బతింటుంది. ఏ కూలింగ్ కళ్లజోడు అయినా 60% నుండి 80%వరకు అల్ట్రా వయొలెట్ కిరణాలను నిరోధించగలిగితేనే దానిని నిజమైన కూలింగ్ కళ్లజోడు అంటారు. వీటిలో అత్యంత అనుకూలంగా వుండేవి యు.వి.400(ఆప్టికల్ రేడియేషన్ కార్పొరేషన్ కంపెనీ), కార్నింగ్ ఫోటో ట్రాఫిక్ గ్లాసులు, పర్‌ఫోలిత్ 400-రోడెన్ స్టోక్ కంపెనీవి. ఇవి మనకు విస్తృతంగా లభించడం లేదు - కాని, అత్యంత సమర్థంగా పనిచేస్తున్నాయి. మాములుగా వాడే క్రౌన్ గ్లాసులు అల్ట్రావయొలెట్ కిరణాలను అంతగా నిరోధించలేవు. చాలా మంది రెబాన్ గ్లాసులు, ఫోటోగ్రే గ్లాసులు, ఫోటో సన్ గ్లాసులు ఎక్కువగా వాడుతున్నారు. ఫోటేగ్రే 30% నుండి45% వరకే ఫిల్టర్ చేస్తుంది. అందువలన అంత ఎక్కువ కూలింగ్ వుండదు. ఫోటోసన్ కల్లజోడు 45% నుండి 80% వరకు వెలుతురును నిరోధిస్తుంది. అందువలన ఫోటోసన్ గ్లాసులు ఎక్కువ కూలింగ్ గ్లాసులుగా ఉపయోగపడతాయి. రేబాన్ గ్లాసులు అనేక రంగులలో లభ్యమవుతున్నాయి. ఇవి బాగానే పనిచేస్తాయి. ఫోటోసన్ వంటి బాగా డార్క్‌గా వున్న గ్లాసులను రాత్రిపూట డ్రైవింగ్‌లో వాడకూడదు. రేబాన్‌లో డే అండ్ నైట్ రకము వున్నాయి. వాటిని ఎప్పుడైనా వాడవచ్చు. కళ్లకు మిరుమిట్లు గొలపడాన్ని లైట్ పింక్, లైట్ అంబర్ కలర్ గ్లాసులు కొంతవరకు తగ్గించి, కంటికి ప్రశాంతత కూడా చేకూరుస్తాయి.

జి 'ఇంపాక్ట్ రెసిస్టెన్స్' అంటే ఏమిటి?

జి అద్దాలు వాడేటప్పుడు అవి వాటర్ ప్రూఫ్‌గా వున్నవి, కనీసం రెండు ఎన్.ఎం మందమైనా కలిగినవి వాడాలి. దెబ్బతగిలినా తట్టుకునే శక్తి గల అద్దాలను ఎంచుకోవాలి. దీనినే 'ఇంపాక్ట్ రెసిస్టెన్స్' అంటాము. సాధారణంగా వాడే గ్లాసులు 1.5సెం.మీ. స్టీల్ బాల్‌ను 127 సెం.మీ. ఎత్తునుండి ఆ గ్లాసు మీద వేసినా అది పగల కూడదు. అలాగే పరిశ్రమలలో వాడే కళ్ళజోడు 2.9 సెం.మీ. స్టీల్ బాల్‌ను 127 సెం.మీ.ల ఎత్తు నుండి ఆ గ్లాసు మీద వేసినా అవి పగలకూడదు. అప్పుడే ఆ గ్లాసులను సేఫ్టీగా వున్నాయి అని నిర్ధారిస్తాము. ప్లాస్టిక్ గ్లాసులు సాధారణంగా వాటర్ ప్రూఫ్‌గానే వుంటాయి. కాకపోతే ఖరీదు ఎక్కువ, కొంతమందం ఎక్కువ. గీతలు ఎక్కువగా పడే అవకాశం వున్నది. మన దేశంలో రెసీలెస్, సి.ఆర్, 3జి అనేవి ఎక్కువగా వున్నాయి. వీటిలో కూడా మనకు కావలసిన రంగులలో ఆర్డరు మీద లభిస్తాయి.

అద్దాలు కూడా టెస్ట్ చేయించుకోవాలి. ఎందువల్లనంటే లోపాలు వున్న అద్దాల వలన వాటిని ధరించినప్పుడు వస్తువుల రూపు రేఖల తేడాలు, ఒంకరటింకరగా అంచులు వుండడం, దృశ్యం ఎగుడుదిగుడుగా కనిపించడం, ఒకటికి రెండుగా గోచరించడం, తలనొప్పి, అలలుగా కనిపించడం, మసకగా వుండడం మొదలైన అనేక దోషాలు కలుగుతాయి. అందువలన ఇవన్నీ లేని సక్రమమైన అద్దాలనే వాడాలి. అద్దాలలో ఎదుటి దృశ్యంతో పాటు పక్క చూపు కూడా బాగా వుండాలంటే 'ఎస్టెరికల్ గ్లాసెస్' అనేవి ధరించాలి. అయితే ఇవి చాలా ఖరీదు.

అద్దాలతోపాటు ఫ్రేమ్ కూడా మంచిది సెలెక్ట్ చేసుకోవాలి. చాలా పెద్ద సైజు, మరీ చిన్న సైజు వుండకూడదు. తేలికగా వుండే షెల్ ఫ్రేమ్‌లు, ఫైబర్ ఫ్రేమ్‌లు వాడడం మంచిది. మెటల్‌ఫ్రేమ్‌లు బరువు ఎక్కువగా వుంటాయి. అంతేకాకుండా ముక్కు మీద, చెవుల మీద చర్మం ఎక్కువగా ఒరుసుకుపోతుంది. ఎలర్జీ, ఒంగిపోవడం కూడా మెటల్ ఫ్రేములకు ఎక్కువగా వుంటుంది. చిన్నపిల్లలు, స్కూలు విద్యార్థులు, కాలేజీ పిల్లలు కూడా కూలింగ్ గ్లాసులు వాడవచ్చును. ఎండలో వెళ్ళేవారు తప్పనిసరిగా కళ్ళజోడు వాడాలి. దానితోపాటు రోజుకు కనీసం నాలుగైదు సార్లుఅయినా చల్లని నీటితో కళ్ళను, ముఖాన్ని కడగడం మంచిది. దీనివలన కంటి కండరాలు, ముఖం తాలూకు కండరాలకు ఎక్కువ విశ్రాంతి దొరికి, రక్తప్రసరణ బాగా జరిగి కళ్ళు బాగా వుంటాయి. నీడపట్టులో వుండడం చాలా మంచిది. కొంతమందిలో ఎండాకాలంలో మాత్రమే 'అలర్జిక్ కంజెంక్టివైటిస్' వస్తుంది. దీనిని స్ప్రింగ్ కాటరాక్ట్ అంటాము. కళ్ళు బాగా ఎర్రబడి, గుచ్చుకున్నట్లు వుండడం, నీరు కారడం జరుగుతుంది. వీరు తప్పనిసరిగా కూలింగ్ కళ్ళజోడు వాడాలి.

టూ వీలర్స్ నడిపేవారు తప్పనిసరిగా కళ్ళజోడు ధరించాలి. దుమ్ము, ధూళి పడకుండా రక్షణగా వుండడమే కాకుండా, కళ్ళు చిట్లించకుండా బాగాతెరచి ఎదురుగాలిని తట్టుకుంటూ, ఇతర వాహనాలను బాగా చూస్తూ క్షేమంగా బండిని నడపవచ్చు. ఇన్ని రకాల ఉపయోగాలు వుండడం వల్లనే ఈ రోజుల్లో కూలింగ్ గ్లాసెస్ ఎక్కువగా వాడుతున్నారు. అయితే ఎంపిక చేయడంలో శ్రద్ధ చూపితే కళ్ళు సురక్షితంగా పని చేస్తాయి. ★

డాక్టర్ సలహాలు

నా వయస్సు 65 సంవత్సరాలు. లోగడ బి.పి. వున్నా ఇప్పుడు కంట్రోల్‌లో వుంది. నా ఎడమకంటి కింద నల్లటి మచ్చ ఏర్పడింది. ముఖం కూడా గతంలో వలే కాంతివంతంగా లేదు. నాకు ఎలాంటి అలవాట్లులేవు. తగిన సలహా ఇవ్వగలరు.

– బసవయ్య, విజయవాడ

బి.పి.కి, నల్లమచ్చ రావటానికి సంబంధం లేదు. మీరు బి.పి.కి ఏ బిళ్ళలు వాడుతున్నారో రాయలేదు. ఒక్కోసారి ఆ బిళ్ళల వల్ల కూడా మచ్చలు రావచ్చు. ఆ మచ్చకై, మీకు అందుబాట్లో వున్న చర్మ వ్యాధి నిపుణుడిని సంప్రదించగలరు. ఎటువంటి మానసిక ఆందోళనలు చెందక, బలమైన ఆహారం తింటే ముఖం కాంతివంతంగా వుంటుంది.

డా॥ దామర్ల సుధారాణి

ఎం.డి., (చర్మవ్యాధులు), హైదరాబాద్

★ ★ ★

నా వయస్సు 50. నాలుగు సంవత్సరాలుగా పిర్రలు, నడుము, తొడలు, కీళ్ళల్లో విపరీతంగా నొప్పి వస్తోంది. కీళ్ళవైద్య నిపుణులకు చూపించినా తగ్గలేదు. ఆర్.ఎం.పి. డాక్టర్ ఇంజక్షన్ ఇస్తే అప్పటికి తగ్గుతుంది. తర్వాత మామూలే. శాశ్వత పరిష్కారం చెప్పగలరు.

– భూక్యా గొజ్జి, తట్టుపల్లి

మీ అలవాట్లు, బరువు గురించి రాయలేదు. ఆర్.ఎం.పి. డాక్టర్ ఇచ్చే ఇంజక్షన్ వివరాలు రాయలేదు. మీరు వివరించిన లక్షణాలు, అనేక కీళ్ళ వ్యాధుల లేదా నరాల వ్యాధుల మూలంగా రావచ్చు. బరువు తగ్గండి, పొగ, కల్లు తాగుతుంటే అవి మానండి. శాశ్వత పరిష్కారం సూచించాలంటే బహుశా మీరు కొన్ని పరీక్షలు చేయించు కోవడం అవసరం. అనుకుంటున్నాను. వివరాలతో మళ్లీ రాయగలరు.

డా॥ ఆకురాతి లెనిన్

సత్యప్రణవ్ క్లినిక్, యూసఫ్‌గూడ, హైదరాబాద్

అంపశయ్య నవీన్

తనదాకా వస్తే....



ఈ మధ్యనే ఓ ప్రైవేట్ పాఠశాల జరుపుకుంటున్న వార్షికోత్సవంలో పాల్గొనే అవకాశం కలిగింది - ఆ పాఠశాలను స్థాపించిన వాళ్ళు నా పూర్వ విద్యార్థులే. వాళ్ళు ఎం.ఏ. చదివి, రీసెర్చ్ కూడా చేసి, బి.ఎడ్, ఎం.ఎడ్ లాంటి డిగ్రీలను సంపాదించుకున్నా, చాలా రోజుల దాకా వాళ్ళకు ప్రభుత్వోద్యోగాలు లభించలేదు. కొన్ని రోజులు ఓ ప్రైవేట్ స్కూల్లో పని చేశారు. రోజుకు ఏడెనిమిది గంటలు పని చేసినా, ఆ పాఠశాల యాజమాన్యం వారు వీళ్ళకు నెలకు రెండు వేలు కూడా ఇచ్చే వాళ్ళు కాదు - ఇంత చాకిరీ చేయించుకొని వీళ్ళు మనకు ఇంత తక్కువ జీతాలివ్వడమేమిటని వీళ్ళల్లో అసంతృప్తి ప్రారంభమైంది. ఈ శ్రమ దోపిడి నుండి ఎలాగైనా బయటపడాలన్న ఆలోచన కలిగింది. ఓ ఫైన్ మార్నింగ్, మనమే స్వంతంగా ఓ ప్రైవేట్ స్కూలు ఎందుకు పెట్టకూడదన్న ఐడియా వచ్చింది. ఆ ఐడియా వచ్చినప్పట్నించి వీళ్ళు దాన్ని ఆచరణలో పెట్టే ప్రయత్నాలు ప్రారంభించారు. పెద్ద సిటీలో స్కూలు పెడ్తే లాభం లేదనుకున్నారు. ఎందుకంటే పెద్ద సిటీల్లో ఆల్‌రెడీ బోలెడు స్కూల్స్ విజయవంతంగా నడుస్తున్నాయి. వాటితో మనం పోటీ పడలేం అనుకున్నారు. సిటీకి నలభై కిలోమీటర్ల దూరంలో ఉన్న చిన్న టౌన్‌ను ఎంపిక చేసుకున్నారు. ఆ ఊర్లో బాగా నడుస్తున్న ఇంగ్లీషు మీడియం స్కూలు లేదని తెలుసుకున్నారు - అందుకని మనం పెడ్తే ఇంగ్లీషు మీడియం స్కూలే పెట్టాలని నిర్ణయించుకున్నారు. చాలా కొద్ది పెట్టుబడితో ఊరికి కొంచెం దూరంలో ఉన్న ఖాళీ స్థలాన్ని లీజుకు తీసుకొని తడికల షెడ్స్‌తో స్కూలు ప్రారంభించారు. ఇంగ్లీషు కాస్త స్టయిలిష్‌గా మాట్లాడగలిగే ఓ ఇద్దరు కేరళ అమ్మాయిల్ని తీసుకొచ్చి వాళ్ళను టీచర్స్‌గా అపాయింట్ చేశామన్నారు. ఆ చుట్టు పక్కల గ్రామాల్లో ఇంగ్లీషు మీడియం రెసిడెన్షియల్ స్కూలు ప్రారంభిస్తున్నామని బాగా ప్రచారం చేశారు - మొదటి సంవత్సరం నర్సరీ నుండి నాల్గో తరగతి వరకు క్లాసులుంటాయని ప్రకటించారు. మా స్కూల్లో అడ్మిషన్ దొరకాలంటే మేం నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ పాస్ కావాల్సి ఉంటుందన్నారు. ఊరూరూ తిరిగి తాము ప్రారంభించబోయే స్కూల్లో ఏ ఏ సౌకర్యాలున్నాయో వివరించారు. కేరళ నుండి ఇంగ్లీషు అద్భుతంగా బోధించే టీచర్స్‌ని తీసుకొచ్చామన్నారు. ప్రతి క్లాసులో కంప్యూటర్స్‌ని పెడ్తున్నామన్నారు. అన్ని సౌకర్యాలూ ఉన్న హాస్టల్‌ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. మీ పిల్లల్ని మేం అనుక్షణం కంటికి రెప్పలా కాపాడతామని వాగ్దానం చేశారు. వాళ్ళ ప్రచారానికి పల్లెటూర్ల నుండి మంచి స్పందన లభించింది. - వందమంది పిల్లలతో వాళ్ళ స్కూలు ప్రారంభమైంది.

వాళ్ళ స్కూలు ప్రారంభోత్సవానికి నన్ను ఆహ్వానించారు. నాతోబాటు జిల్లాలోని విద్యతో సంబంధం ఉండే చాలామంది అధికారులను, రాజకీయ నాయకులనూ ఆహ్వానించారు. ఒక్కొక్క ప్రముఖుని చేత ఒక్కొక్క తరగతి గదిని రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేయించారు. అలా నేనూ ఎల్.కె.జి. తరగతి గదికి కట్టిన రిబ్బన్ కట్ చేశాను.

ఆ స్కూల్లో ఎన్నో వసతులున్నాయని ఎంతో ప్రచారం జరిగినా ఆ స్కూలు ప్రారంభం చేసిన రోజు ఎలాంటి వసతులూ కనిపించలేదు. "మీరు ఎన్నో వసతులున్నాయని ప్రచారం చేశారు గదా... తడికల షెడ్స్, ఇద్దరు టీచర్స్ తప్ప వేరే వసతులేమీ కనిపించడం లేదు కదా... మీ మాటల్ని ముందు ముందు ఎవరు నమ్ముతారు?!" అని అడిగాను వాళ్ళని. "మేం ప్రామిస్ చేసిన వసతులన్నీ ముందు ముందు వస్తాయి సార్. నాలుగైదేళ్ళ తర్వాత చూడండి - మా స్కూలు ఎలా ఉంటుందో?" అన్నాడు ఆ స్కూలును స్థాపించడంలో ప్రముఖ పాత్ర వహించిన నా పూర్వ విద్యార్థి జగదీశ్వర్.

ఆరేళ్ళ తర్వాత మళ్ళీ ఇప్పుడు నేను వాళ్ళ స్కూలును చూసే అవకాశం కలిగింది. ఈసారి మా స్కూల్‌డేకు మిమ్మల్ని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తున్నాం సార్!" అంటూ వచ్చాడు జగదీశ్వర్. ఈ ఆరేళ్ళలో ఆ స్కూలు ఎంత అభివృద్ధిని సాధించిందో చూడాలనిపించింది. అందుకే నేను నా అంగీకారాన్ని తెలియజేశాను.

స్కూల్‌డే రోజు సాయంత్రం ఐదింటికి జగదీశ్వర్ నా కోసం కారు పంపించాడు - ఆ కారును స్కూలు కోసమే వాళ్ళు కొన్నారని అర్థమైంది. నలభై కిలోమీటర్ల దూరాన్ని నలభై నిమిషాల్లో దాటేసి ఆ స్కూలు ప్రాంగణంలో అడుగు పెట్టాం - ఇప్పుడక్కడున్న స్కూలును చూసి నాకళ్ళను నేను నమ్మలేకపోయాను. ఆరేళ్ళ క్రితం అక్కడున్న స్కూలుకు, ఇప్పుడున్న స్కూలుకు ఎక్కడా పోలికే లేదు.

తడికల షెడ్లన్నీ పక్కా బిల్డింగ్స్‌గా మారిపోయాయి. ప్రతి క్లాసురూంలోనూ కుర్చీలూ, డెస్కులూ, ఫ్యాన్లూ అమర్చబడ్డాయి. ప్రతి క్లాసురూంలోనూ పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఓ కంప్యూటర్, చార్ట్స్, మ్యాప్స్ ఏర్పాటు చేయబడ్డాయి. కేవలం ఇద్దరు టీచర్స్‌తో ప్రారంభమైన ఆ స్కూల్లో ఇప్పుడు ముప్పై మంది టీచర్స్ పని చేస్తున్నారు. వందమంది విద్యార్థులతో ప్రారంభమైన ఆ స్కూల్లో ఇప్పుడు వెయ్యి మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. నాలుగో తరగతి వరకే వున్న ఆ స్కూలిప్పుడు హైస్కూలుగా మారిపోయింది.

స్కూల్‌డే కోసం ఆ స్కూలును రంగురంగుల విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా అలంకరించారు. ఎక్కడ చూసినా స్కూలు యూనిఫాం ధరించిన విద్యార్థినీ, విద్యార్థులే కళకళ్ళాడుతూ కనిపించారు. స్కూలు పిల్లల తల్లిదండ్రులు కూడా చాలా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

"నాలుగైదేళ్ళలోనే ఇంత అభివృద్ధిని ఎలా సాధించారు మీరు" అన్నాన్నేను జగదీశ్వర్‌కేసి చూస్తూ.

"మొదటి రెండేళ్ళు మేం చాలా కష్టపడ్డాం సార్... కానీ క్రమంగా మా స్కూలు స్ట్రెంగ్త్ పెరిగింది - అందుకు ముఖ్య కారణం ఇవ్వాళ్ళ పల్లెటూళ్ళలో ఉంటున్న పిల్లల తల్లిదండ్రులకు ఇంగ్లీషు మీడియం మీదున్న మోజే! మా స్కూల్లో కేరళ నుండి వచ్చిన టీచర్స్ ఇంగ్లీష్ చాలా బాగా చెబుతున్నారన్న ప్రచారం విస్తృతంగా జరిగేలా చూశాం - దాంతో ఎక్కడో దూరంగా ఉన్న సిటీకి పిల్లల్ని పంపించడం, వాళ్ళ చదువుల కోసం తల్లిదండ్రులు కూడా సిటీల్లోనే కాపురం పెట్టడం, అక్కడా, ఇక్కడా రెండు సంసారాలు పెట్టి బోల్డు డబ్బులు ఖర్చు చెయ్యడం-మనూరి దగ్గరే ఓ మంచి ఇంగ్లీషు స్కూలున్నప్పుడు ఇదంతా ఎందుకు అన్న భావం పల్లెటూళ్ళల్లో ఉండే మధ్య తరగతి కుటుంబాల వాళ్ళకు కలిగింది. మరో విషయమేమిటంటే ఇవ్వాల్టి తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల చాలా శ్రద్ధ వహిస్తున్నారు. మధ్యతరగతి కంటే కింద వున్న కుటుంబాల వాళ్ళు కూడా ఎన్ని కష్టాలైనా పడి ఇవ్వాళ్ళ తమ పిల్లల్ని ఓ మంచి ఇంగ్లీషు మీడియం స్కూల్లో చదివించడానికి ముందుకొస్తున్నారు. తమ పిల్లలు "మమ్మీ!", "డాడీ!" అని పిలుస్తూ నాలుగు ఇంగ్లీషు రైమ్స్ అప్పచెప్పగానే ఎక్కడలేని సంతోషంతో ఉప్పొంగిపోతున్నారు" అన్నాడు జగదీశ్వర్.

"నాకేమనిపిస్తున్నదంటే ముందు ముందు మన తెలుగుదేశంలో తెలుగు మాట్లాడే వాళ్ళెవరూ ఉండరేమో... ఇప్పటి జనరేషన్ పిల్లలకు తెలుగులో మాట్లాడటం చాలా చిన్నతనం అనిపించేటట్టుగా వాళ్ళ తల్లిదండ్రులు ప్రవర్తిస్తున్నారు. నైజాం రాజులు పరిపాలిస్తున్న కాలంలో తెలంగాణా ప్రాంతంలో ఉర్దూలో మాట్లాడేవాణ్ణి చాలా గొప్పవాడుగా భావించే వాళ్ళు. ఇప్పుడు ఉర్దూ స్థానాన్ని ఇంగ్లీషు ఆక్రమించింది-ఇక తెలుగును పట్టించుకునే వాడెవడు?" అన్నాన్నేను.

"ఇది హైటెక్ యుగం కదా సార్! హైటెక్‌కు ఇంగ్లీషు సూటయ్యినట్టుగా మరేదీ సూట్‌కాదు...." అన్నాడు జగదీశ్వర్.

"అది సరేగానీ... మీ స్కూల్లో పని చేసే టీచర్స్ అందరూ గొప్పగొప్ప క్వాలిఫికేషన్స్ ఉన్న వాళ్ళేకదా... వాళ్ళకు న్యాయమైన జీతాలే ఇస్తున్నారా?" అన్నాను.

"ఆ మాట అడగొద్దు సార్. న్యాయమైన జీతాలిస్తే మాకు మార్కెట్ కాదుసార్.. మాకు మాగ్జిమమ్ సేవింగ్స్ జీతాల్లోనే ఉంటుంది. జీతాల్లో సేవ్ చేసినదాన్నే బిల్డింగ్స్ మీద, ఇతర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీదా పెడ్తున్నాం. పాపం మా టీచర్స్ మంచివాళ్ళు సార్.. ఎంత తక్కువ జీతాలిచ్చినా హోల్‌హార్టెడ్‌గా పని చేస్తూ ఈ స్కూలు డెవలప్‌మెంట్‌కు తోడ్పడుతున్నారు" అన్నాడు జగదీశ్వర్.

"ఇది దోపిడీ కాదంటారా? ఒకప్పుడు మీరూ ఇలాంటి దోపిడీకే గురవుతున్నామని బాధపడే ఈ స్కూలు పెట్టారుకదా..." అన్నాను నేను.

వాళ్ళు నవ్వి విషయాన్ని మరోవైపు మళ్ళించారు. ★





షాడో ప్లే



మాటలకోట-49

1		2	●	3	●	4	●	5	
	●	6		●	7	●	8		●
●	9		●	10				●	11
12		●	13			●	14	15	●
●	16				●	17	●	18	
19		●		●	20		21		●
●	22	23	●	24		●		●	25
26	●	27	28		●	29		●	
30		●		●	31		●	32	
	●	33			●	34			●

అడ్డం

1. దోషి కాదు (3)
3. 'లు' చేరిస్తే ఒక వాయిద్యం (1)
4. 'గు'తో మరక (1)
5. అమృతం (2)
6. కరచిన గాయం (2)
8. భోజనం (2)
9. షట్ (2)
10. ఇంక్‌డ్రాప్ (4)
11. 'డా'తో ఇంగ్లీషు నాన్న (1)
12. పూర్ణం కోల్పోయిన నీచం (2)
13. బుజ్జాయి (3)
14. పూవు (2)
16. 'నల్లి'ని ఇలా కూడా అంటారు (4)
18. నర్సింగరావు ప్రఖ్యాత సినిమా (2)
19. 'వాణి'ని పిలవండి (2)
20. సరస్సు (4)
22. అటు నుండి గాయం (2)
24. కొన్ని జబ్బులు తగ్గాలంటే ఇది చేయాలి (2)
27. పైన ఈ దేవతలుంటారని ఓ నమ్మకం (3)
29. వారు, నేను కాదు.... (2)
30. ఆట (2)
31. విరోధం, శతృత్వం (2)
32. మే మే అని అరిచేది (2)
33. సంతోషం (3)
34. పన్నెండు (3)

నిలువు

1. అబద్ధానికి వ్యతిరేకం (2)
2. కారుకు ఇంగ్లీషు 'ఆమె' తోడయ్యింది (3)
5. గోడకు వేసేది (2)
7. అద్దె (3)
8. అసూయ (3)
9. చేయదగినది (5)
10. సైనికుడు (3)
13. బహువచనంలో పాపం (3)
15. ముద్ద మందారంలో రెండో సగం (3)
17. సున్నా (2)
20. నిలువు ఒకటే... మరో రూపంలో (2)
21. సొత్తు (3)
23. తగాదా తడబడి రెండక్షరాలే మిగిలింది (2)
24. ఉపవాసం (2)
25. అలక (3)
26. చిహ్నం (3)
28. శుద్ధి (3)
29. కాచిన పాలపై కట్టేది (3)
32. శరీరం (2)

గతవారం జవాబులు

అడ్డం : 1. వడ్డీ 2. స్త్రీ 3. వినాయకుడు 7. షి 8. సుదర్శనం 11. పాలుదా 14. దళప 15. తగరం 17. సమాధానం 19. లుకా 22. దప్పు 24. జీ 25. నంది 27. బోటనీ 28. పక్షి 29. నందనుడు 31. మూడు 34. గాబు 36. కూతురు 38. చిన్నరంధ్రం 39. గ్గమొ

నిలువు : 1.వయసు 4. నాదాలు 5. కుక్క 6. స్పర్శ 9. దశమా 10. నందనం 11. ప్షాపలు 12. దాత 13. భారం 16. గరం 17. సదనం 18. ధార 20. కాడ 21. వేటడుగా 23. ప్పుపడుకూ 30. దగరం 32. నీరు 33. పేచి 35. బుగ్గ 37. తుల

ఆం

సంగీతం వినడం

...ర్తి చిరునామా : కేరాఫ్ జిల్లాపరిషత్ ...లికోన్నత పాఠశాల, బస్‌డిపో దగ్గర, ...వరకొండ, నల్గొండ జిల్లా

...రు : ఎర్ర సురేందర్ గౌడ్

...యస్సు : 17

...వు : 10 వ తరగతి

...బీలు : క్రికెట్, క్యారమ్స్ ఆడటం, ...వపత్రికా పఠనం

...ర్తి చిరునామా : సన్నాఫ్ ఎర్ర రాజాగౌడ్, ... : గున్కుల్, మం : నిజాంసాగర్, జి : ...జామాబాద్-503302

శరభో శరభ

రుక్మిణి

ఢిల్లీవాలా ఇంటిముంధు బహుసందడిగా గందరగోళంగా వుంది. జనం గుంపుగా - చోద్యంగానే పోగయి వున్నారు. ఒకవేపు నుండి రెండు డప్పులు లటలట మోత మోగిపోతున్నాయి. జనం నిరుత్తరులై నోళ్ళు వెళ్ళబెట్టి చూస్తున్నారు. అయితే ఇంత గడబిడ జరుగుతున్నా ఢిల్లీ వాలా గేటు తెరవలేదు. సరికదా... కిటికీ చెక్కకూడా తెరవలేదు...

"అప్పిచ్చి ఆదుకోవాలె.. ఆగేది లేదు.. ఊర్కునేదిలేదు.. ఇవ్వాలె!"

బాగా పరిశీలించి చూస్తే ఆ గుంపు మధ్యన శివాలెత్తి వీరంగం తొక్కుతున్నదీ పూనకంలో ఊగుతున్నదీ మనటోపీవాలా... టోపీవాలే!

"ఏంలేదురా యాద్గిరీ... టోపీవాలా సంగతి తెలుసుగద... చిల్లర అమ్మకాలు.. అడ్వాన్సులు పుచ్చుకున్నాడు.. గిపుడిట్లా ఆ బాకీదార్లంతా వెంటబడితే ఈ ఢిల్లీవాలా దగ్గర 'టోకున' అప్పుకోసం బయల్దేరి 'శరభ...శ్శరభో అని శివాలూగుతున్నాడు-" మల్లేశు పెదవి చప్పరించి అన్నాడు-

"మరి ఢిల్లీవాలా ఇస్తాడంటావా?" యాద్గిరి అమాయకంగా అడిగాడు!

"ఓరోరి వెర్రోడా... ఢిల్లీవాలా నీ అంత వెర్రోడు కానేకాడు.. ఏదో అవసరం కొద్దీ అట్లా కూకోబెట్టి మంచినీళ్ళిచ్చి తనవసరం కోసం మర్యాదలు నటిస్తాడు గానీ... అబ్బో.. ఈ టోపీవాలా సంగతి ఆడికి ముందునుండీ బాగా తెలుసు!" మల్లేశు బొళబొళ నవ్వాడు - ఢిల్లీవాలా గేటుముందు టోపీవాలా వీరంగం చేసిచేసి కడివెడు చెవట్లు కక్కి చల్లబడి పోయినాడు-

మర్నాడు-

అదే టయానికి అదే గేటుముందు 'జూటావాలీ' రంకెలు.. పెడబొబ్బలు పెడుతూ ఒకటే శివాలూ... జుట్టు విరబోసుకుని తైతై గెంతడాలూ.. అయితే ఈసారి మూడ్నాలుగు రండోళ్ళు కూడా తెచ్చుకుందేమో... మోతమాత్రం మాగట్టిగా మోగిపోతుంది. బొడ్లో పమిట దోపి మరీ కుస్తీకి దిగిపోతుంది.

"ఓరోరి వెర్రోడా.. ఈవిడ జూటావాలీ.. అబ్బో... అపుడెపుడో ఢిల్లీవాలా ఏదో అవసరంబడి ఈవిడగారికి అప్పిచ్చినాడట... అంతటితో ఆగిపోతే అందంగా వుండేది గదా.. ఇపుడు ఆ అప్పుపూరాగా మాఫు చేసి పారెయ్యాలని ఈవిడగారి వీరంగం... అబ్బో...!" మల్లేశు ఫెళఫెళ నవ్వుతూ అన్నాడు.

"మరైతే ఢిల్లీవాలా మాఫుచేసి సాఫు చేస్తాడా?" యాద్గిరి బుర్రగోక్కుంటూ అన్నాడు - "ఓరి ఎర్రోడా... ఢిల్లీవాలా సంగతి నీకు తెలవదు... వాడు మహకుట్ర మొహపోడు... బయటకు ఏం మాట్లాడినా లోపల వాడి ముచ్చట్లు.. కుట్రలు వేరే! తనగేటు... తోట... సీటుకోసం అప్పులిస్తాడు - ఇచ్చిన అప్పులు మాఫు చేస్తాడు - అబ్బో.. ఢిల్లీవాలా ముదురుకేసు... అద్సరేగానిరా... రావిచెట్టు చప్టాకాడికి పద... నీకోసంగతి చెప్పాలె!"

"ఏ సంగతి?"

"ఈ పూనకాలు.... పుట్టుపూరోత్తరాలు.. శరభవీరంగాలెందుకో.. ఎవడు ఎపుడు ఎట్లా చిందులేసి కదం తొక్కుతాడో.. ఎగిరెగిరి పడతాడో.. పద... పద...!"

* * *

"ముందు మన టోపీవాలా, ఢిల్లీవాలా దగ్గర శివాలెత్తడం... 'అప్పు'కోసం అగ్గగ్గ లాడడం అంతా ఒక నాటకం.. తనివ్వాల్సిన బాకీ వాళ్ళందరినీ ఏమార్చి కళ్ళు గప్పి నమ్మబలికి పబ్బం గడుపుకోడవేనన్నమాట!"

"ఓర్నీ.. అంటే అదంతా ఉత్త నాటకం... బాగోతమన్నమాట!" యాద్గిరి నోరెళ్ళబెట్టాడు.

"అవునుమరి... మన చెంద్రబాబుగారు చూడు.. మొన్నటి మున్సిపల్ ఎలక్షన్లపుడు ఢిల్లీ వాలాలు గ్యాసు... కిర్సనాయిలు ధరలు పెంచంగానే ఢిల్లీలో పచ్చచొక్కాల వారు శివాలెత్తి అగ్గగ్గ పూనకం వచ్చిన వాండ్లలా చిందులేసినారు గదా! రాంనాయక్ 'అస్సలు తగ్గించేది లేదూ' అనంగానే "ఒత్తిడి తెస్తాం.. ఒత్తి ఒత్తి తిత్తి పగలేస్తాం' అనీ - ప్రధానమంత్రితో మాట్లాడేశాం.. అనీ నానా రకాల ప్రకటనలు చేసి,... చేసి - ఊదరగొట్టి.. పూనకం పూనీ... పూనీ ఆగిపోయేరు గదా... మరేమైంది?"

యాద్గిరి బేలగా తెల్లమొహం వేసి ఒక బీడీతీసి వెలిగించి గప్పుమని పొగవదిలాడు.

"మరిగత ఏడాదైతే ఇదే వరసన పార్లమెంటులో చర్చలూ.. పూనకాలూ.. జనం అంతా పాపం వీళ్ళ ఊగడం ఊకదంపుడికి - 'నిజమే ఏదో చేసి ఈ ధరల్ని తగ్గించేస్తారని' లొట్టలేసి చంకలు గుద్దుకుని బుట్టలో పడబోయినారు - తీరా అవేవీ జరక్క పోయేసరికి చప్పబడి, చల్లబడిపోయారు... పాపం..

"అంటే జనం చెవుల్లో పూలు పెట్టడానికేనన్నమాట ఈ పూనకాలు..

"గదే... గదే... ఢిల్లీ సెంటర్లో తమకెంతుందో తమకు తెలుసు-ఏం మాట్లాడితే ఏం జవాబు వస్తుందో ఇద్దరికీ తెలుసు! తెలవందల్లా మన్లాంటి అమాయక జనాలకే!"

"మరయితే - ఇపుడు ఈ 'జూటావాలీ' పూనకం మాటేంటీ?"

యాద్గిరి ప్రశ్నకు మల్లేశు పగలబడి నవ్వాడు - ఆసరికి జక్కులోడు కూడా నీలుక్కుంటూ వచ్చి చప్టామీద కూలబడ్డాడు-

"అరె... గీ పూనకాలూ.. శరభ... శరభ ఏందిగానీ.. అవతలు గా గుజరాత్‌లో మైనార్టీ జనాల్ని కోడిపిల్లల్ని కోసిపారేసినట్లు కోసిపారేస్తున్నరట.. అరె గదేందిర మతలబు.. గవర్మెంటేం జేస్తంది...?

"అదే.. ఇపుడు మన చెంద్రబాబుగారు, లౌకిక శక్తులం అన్జెప్పుకునే లౌక్యులూ - ఉత్తనే వేపమండలందుకుని దానికి వ్యతిరేకంగా "శరభ-శ్శరభో అని ఊగాలా... నోర్లు కుట్టేనుకుని మంత్రాంగం నడిపించుకుంటూ గట్టుమీద కూచోవాలా అని తెగబాధపడిపోతున్నారు..."

"పీడాపాయిరి..!" యాద్గిరి బీడి అవతలకు విసిరేస్తూ అన్నాడు.

"అదే... మొన్నటి రాష్ట్రాల ఎన్నికల్లో తాను జతకట్టిన బి.జె.పి. మట్టిగరిచి కుదేలై పోయిందిగదా.. జనం 'ఛీ' కొట్టి 'శరభ... శరభో'అని కదం తొక్కినారుగదా... తానింకా అదే జతలో అతుక్కుని వుంటే రేపు తనపనీ అంతే అవుతుందేమోనని ఒక వంక పితుకులాట. అట్లా అని జత విడదీసు కుందామంటే ఈ 'లౌకిక శరభల గుంపు' తమ కాళ్ళకింద నేల ఎపుడు నెర్రెలు బాసిపోతుందేమోనని మరో బెంగ...

"అయితే ఏంటటా?"

"ఏవుందీ... ఎవడికీ తెలవని విధంగా లోలోపల్నే గుట్టుగా జుట్టు పీక్కుంటూ 'శరభో...' అని చిందులు తొక్కడవే వీళ్లకు మిగిలింది మరి"! ★

ఆశలు రేకెత్తిస్తున్న యువకిశోరాలు

ఎం.డి.హసన్ షరీఫ్

జింబాబ్వేపై వన్డే సిరీస్‌ను భారత్ ఎట్టకేలకు ...సం చేసుకుంది. ప్రపంచంలోనే ఉత్తమ బ్యాటింగ్ లైనప్ ...న భారత్ ఇప్పుడిప్పుడే చెప్పుకోదగ్గ విజయాలు సాధిస్తున్న ...బాబ్వేను ఓడించడానికి అష్టకష్టాలు పడింది. ఒక దశలో ...బాబ్వేపై టెస్ట్ సిరీస్ కైవసం చేసుకున్నందుకు ప్రతిగా ... సిరీస్ వారికి కట్టబెడ్తారనే భయం కూడా భారత క్రికెట్ ...మానులకు పట్టుకుంది. కానీ యువకిశోరాలు ...ంభించి స్వదేశంలో వన్డే సిరీస్ అందించారు.

మహ్మద్ కైఫ్

యువరాజ్ సింగ్

... సిరీస్ ద్వారా యువ క్రీడాకారులు వెలుగులోకి ...డం భారత జట్టుకు సంతోషం కలిగించే అంశం. ...వరాజ్ సింగ్, దినేశ్ మోంగియా, హర్భజన్ సింగ్, మహ్మద్ ... జహీర్ ఖాన్ తమ పూర్తిస్థాయి ప్రతిభను కనబర్చి భారత ...కు బంగారు భవిష్యత్తు ఉందని చాటారు. త్వరలో ...రంభమయ్యే వెస్టిండీస్ పర్యటనలో భారత్ విజయంపై ...యువకిశోరాలు ఆశలు రేకెత్తించారు.

సమర్థులైన ఓపెనర్ల జోడీ కొరకు వెతుకుతున్న ...స్తుత తరుణంలో దినేశ్ మోంగియా జింబాబ్వేపై ...స్మరణీయ ఇన్నింగ్స్‌తో నేనున్నాను అని నిరూపించాడు. ...న్ సౌరవ్ గంగూలి ఫాంలో లేకపోవడం, మాస్టర్ బ్లాస్టర్ ...న్ టెండూల్కర్ గాయంతో వన్డే సిరీస్‌కు దూరంగా ...డడంతో భారత్ ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలుతుందని ...దరూ భావించారు. భయపడినట్టుగానే తొలి వన్డేలో భారత్ ...మిపాలైంది. కానీ దినేశ్ మోంగియా స్థిరమైన బ్యాటింగ్ ...భ కనబర్చి ప్రత్యర్థికి కొరకరాని కొయ్యగా మారాడు. ...రి వన్డేలో ప్రత్యర్థికి సింహస్వప్నంగా మారి 159 పరుగుల ... నాటౌట్‌గా నిలిచాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో అతను ...్యన్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు ...డా కైవసం చేసుకున్నాడు. వెస్టిండీస్ సిరీస్‌కు సమర్థులైన ...నర్లను వెతుకుతున్న తరుణంలో దినేశ్ రాణించడం భారత ...ట్టుకు వరంగా మారింది. గాయంతో ఈ సిరీస్‌కు దూరమైన ...ంధర్ సెహ్వాగ్‌తో కలిసి తాను ఇన్నింగ్స్ ...రంభించడానికి సిద్ధమేనని దినేశ్ నిరూపించాడు. దీంతో ...ప్పటివరకు ఓపెనర్లుగా సేవలందించిన సచిన్, గంగూలీకి ...డిలార్డర్‌ను బలోపేతం చేసే అవకాశం లభించింది.

లోయర్ ఆర్డర్‌ను పటిష్టం చేసిన యువరాజ్

కపిల్ దేవ్ తర్వాత లోయర్ ఆర్డర్‌లో సమర్థులైన ...్యట్స్‌మెన్ లేకపోవడంతో భారత్ చాలాసార్లు చివరి ఓవర్లలో ...ప్పకూలి ఓటమిపాలైంది. గంగూలి, సచిన్ మంచి ...రంభాన్ని అందించినప్పటికీ గెలవాల్సిన చాలా మ్యాచ్‌లను ...జేతులా జారవిడ్చుకుంది. ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను ఈవిధంగానే కోల్పోయాం. పంజాబ్‌కు చెందిన హర్భజన్ సింగ్ ఒకటిరెండుసార్లు విజృంభించడంతో భారత్ జయకేతనం ఎగురవేసింది. అయితే ప్రధానంగా స్పిన్ బౌలర్ అయిన హర్భజన్ ప్రతిసారీ బ్యాటింగ్‌లో రాణించలేకపోతున్నాడు. ఇక లోయర్ ఆర్డర్‌లో సమర్థులైన బ్యాట్స్‌మన్ మిధ్యేనా అని ఆందోళన చెందుతున్న తరుణంలో 'నేనున్నాను' అని యువరాజ్ సింగ్ నిరూపించాడు. హార్డ్‌హిట్టర్‌గా పేరు సంపాదించిన యువరాజ్ కొద్ది నెలల విశ్రాంతి తర్వాత రెండోసారి జట్టులోకి వచ్చి సుస్థిర స్థానాన్ని సంపాదించాడు. విశ్రాంతి తీసుకోవడం వల్ల తన బ్యాటింగ్ స్టయిల్‌లో గల చిన్నచిన్న లోపాలను సరిదిద్దుకునే అవకాశం అతనికి లభించింది. జట్టులో స్థిరమైన స్థానం సంపాదించాలనే కసి కూడా తోడవడంతో అతను పరుగుల వరద సృష్టించాడు. విజయమో వీర స్వర్గమో తేల్చుకోవాల్సిన కీలక హైదరాబాద్ వన్డేలో విజృంభించడంతో అతను అందరి దృష్టిని ఆకర్షించాడు. సిరీస్ కైవసం చేసుకోవడానికి తప్పనిసరిగా గెలవాల్సిన చివరి, గౌహతి వన్డేలో మోంగియాతో పాటు మైదానం నలువైపులా బౌండరీల వర్షం కురిపించి ఇప్పటివరకు తనను తీసుకోకపోవడం సెలెక్టర్లు చేసిన తప్పు అని నిరూపించాడు. చివరి ఓవర్లలో సాధ్యమైనన్ని ఎక్కువ పరుగులు చేసి భారత్ విజయాన్ని సునాయాసం చేసే బాధ్యతను గతంలో కపిల్ దేవ్ పైనవేసుకునే వాడు. అతని రిటైర్‌మెంట్ తర్వాత ఆ స్థానంలో సరైన హిట్టర్ దొరకలేదు. అయితే యువరాజ్ రాకతో ఆ లోటు తీరిందనే చెప్పవచ్చు. గౌహతిలో తుది పది ఓవర్లలో 121 పరుగులు జోడించడం దీనికి నిదర్శనం. ప్రారంభంలో ఒడిదుడుకులకు గురైన ఉత్తరప్రదేశ్ యువ కిశోరం మహ్మద్ కైఫ్ ఈ సిరీస్ ద్వారా పరిణతి పొందిన బ్యాట్స్‌మన్‌గా మారాడు. తొలి వన్డేలో 39 పరుగులతో నాటౌట్‌గా నిలవడం, మూడో వన్డేలో 56 పరుగులు, కీలకమైన నాలుగో వన్డేలో 68 పరుగులు చేసిన కైఫ్ జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. స్పెషలిస్ట్ బ్యాట్స్‌మన్‌గా జట్టులోకి వచ్చిన కైఫ్ కూడా లోయర్ ఆర్డర్‌లో భారత్‌కు అండగా నిలిచే దశకు చేరుకున్నాడు. యువరాజ్ విజృంభిస్తున్న తరుణంలో కైఫ్ అతనికి మంచి సహకారం అందించి జట్టు విజయం ఖాయం చేశాడు. దీంతో లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌పై భారత్ నిశ్చింతగా ఉండొచ్చు. అజిత్ అగార్కర్ కూడా అప్పుడప్పుడు విజృంభించి తాను ఆల్‌రౌండర్‌ననే విషయాన్ని గుర్తుచేస్తున్నాడు.

హర్భజన్‌సింగ్



దినేష్ మోంగియా

స్థిరమైన బౌలర్లు జహీర్, హర్భజన్

కపిల్ దేవ్, శ్రీనాథ్ రిటైర్ అయిన తర్వాత భారత్‌కు ఫాస్ట్ బౌలర్ల కొరత ఏర్పడింది. అయితే జట్టులోకి వచ్చినప్పటినుండి నిలకడగా రాణించి కీలక వికెట్లు తీసుకోవడం ద్వారా జహీర్ ఖాన్ భారత బౌలింగ్‌కు సారథ్యం వహించే స్థాయికి చేరుకున్నాడు. అజిత్ అగార్కర్ స్థిరచిత్తం లేని బౌలింగ్‌తో ఆందోళన చెందుతున్న భారత్‌కు జహీర్ ఊరట కలిగించాడు. జహీర్ ఆడని సందర్భాల్లో అతను ఆడకపోవడం వల్లే భారత్ ఓడిపోయిందని కెప్టెన్ గంగూలి రెండుమూడుసార్లు అన్నాడు. దీంతో అతను లేకుంటే జట్టులో లోటు ఏర్పడుతుందని చెప్పవచ్చు. జహీర్ లెఫ్ట్‌ఆర్మ్ మీడియం పేస్‌తో ప్రత్యర్థి జట్టు బ్యాట్స్‌మన్ ఎక్కువ పరుగులు చేయకుండా నిరోధించడమే కాకుండా తొలి స్పెల్‌లోనే రెండు, మూడు వికెట్లు తీసి భారత్‌కు శుభారంభాన్ని అందిస్తాడు. మిగిలిన కార్యాన్ని స్పిన్నర్లు పూర్తి చేస్తారు. చివరి ఓవర్లలో ప్రత్యర్థి జట్టు బ్యాట్స్‌మెన్ దృష్టి పరుగులపై ఉన్నప్పుడు బౌలింగ్ చేయడం కత్తిమీద సాములాంటిది. ఆ కీలక సమయంలో పరుగులు ఎక్కువ ఇవ్వకుండా వికెట్లు తీస్తూ జహీర్ భారత్‌కు కీలకబౌలర్‌గా మారాడు. అనిల్ కుంబ్లేకు తోడుగా హర్భజన్ సింగ్ స్పిన్‌కు సారథ్యం వహిస్తున్నాడు. ఈ సిరీస్‌లో అతను కూడా రాణించి కీలకమైన బౌలర్‌గా నిలదొక్కుకున్నాడు. చివరి వన్డేలో నాలుగు వికెట్లు, రెండో వన్డేలో మూడు వికెట్లు తీయడం దీనికి నిదర్శనం. అయితే స్వంతగడ్డపై పులుల్లా విజృంభించి విదేశీ పిచ్‌లపై పిల్లుల్లా తోకముడిచే చెడు అలవాటు భారత క్రికెటర్లకు ఉంది. సచిన్ మినహా ఇతర భారత ఆటగాళ్ళు ఫాస్ట్ పిచ్‌కు అనుకూలించే విదేశీ పిచ్‌లపై నిలబడలేకపోవడం చాలాకాలంగా జరుగుతోంది. ఈ సిరీస్‌లో వెలుగులోకి వచ్చిన యువ కిశోరాలు ఈ లోపాన్ని అధిగమించి విదేశీ గడ్డపై కూడా వీరవిహారం చేస్తారని ఆశిద్దాం. వెస్టిండీస్‌ను వారి స్వంత పిచ్‌పై ఓడించడం చాలా కష్టం. ఈ కష్టమైన కార్యాన్ని సునాయాసం చేస్తే భారత క్రికెట్ మళ్ళీ ప్రపంచంలోనే అగ్రశ్రేణి జట్టుగా ఓ వెలుగు వెలుగుతుంది. ★

వైరం

మొలకలపల్లి కోటేశ్వరరావు

ఊరంతా కోలాహలంగా వుంది.

జనం ఏ ముఠాకి ఆ ముఠా గుంపులు గుంపులుగా కూడి మాట్లాడుకుంటున్నారు గెలుపుని గూర్చి.

పంచాయతీ ఎన్నికలకు నామినేషన్లు వేయడం అదే రోజు అయిపోయింది.

సర్పంచ్ పదవికి ఒక ముఠా తరఫున ఆ ముఠా నాయకుడు కొండారెడ్డీ, మరొక ముఠా తరఫున ఆ నాయకుడు రాజయ్య చౌదరీ నామినేషన్లు వేశారు.

అప్పుడే ఇల్లిల్లూ తిరిగి ఓట్లు అడగడానికి జనాన్ని వెంటేసుకుని ఇద్దరూ వూరి మీద పడ్డారు. సిద్ధాంతి మంచి ముహూర్తం అని చెప్పడంతో నామకార్థం కొద్దిసేపు తిరిగి ఎవరి స్థావరాలకి వాళ్ళు చేరుకున్నారు, ఇక గెలుపు వ్యూహం రూపొందించుకోవడానికి.

అప్పటి వరకూ రాజయ్య చౌదరి వెంట తిరిగాడు అంజయ్య. మరుసటి రోజు పని విషయం గుర్తొచ్చి వడివడిగా నడుచుకుంటూ అన్న సుబ్బయ్య వాళ్ళింటికి వెళ్ళాడు.

సుబ్బయ్య అన్నం దగ్గర కూర్చుని తింటున్నాడు.

"కందికోతకి వచ్చిందన్నా! రేప్పొద్దున కోయాలి. నువ్వు కూడా రా అన్నా! ఇద్దరం అయితే రెండు రోజుల్లో అయిపోద్ది!" అంజయ్య అన్నాడు.

"ఇందాక చేలో కనపడినప్పుడు మాటమాత్రం అనకూడదంట్రా? ఇప్పుడే నేను రామయ్య వాళ్ళకి కందికోతకి వస్తానని వప్పుకున్నా! కొద్దిగా ముందు వచ్చి చెప్పినా వాళ్ళకి వప్పుకుని వుండే వాణ్ని కాదు!" అన్నాడు సుబ్బయ్య.

"రామయ్య వాళ్ళది కోత ఎన్ని రోజులు పట్టిద్దేంది?"

"ఎన్ని రోజులు పడితే మనకెందుకు? ఒప్పుకున్నందుకు రేపు పోయి ఎల్లుండి రానని చెపుతా! ఎల్లుండీ, ఆవలెల్లుండీ మీది కోసి తరవాత రెండు రోజులాగి మాది కోద్దాం. మాది ఇంకా కోతకి రాలేదులే!"

"సరే అయితే! రేపు నేను ఒకడ్నీ పోయి మాత్రం ఏం కోస్తాను? నేనూ రేపు రామయ్య వాళ్ళకి వస్తాలే! వాళ్ళకి వుందగా పని?"

"ఉందిలే! ఎంతమంది వచ్చినా రేపు వాళ్ళకి పడతారు. రేపు పోయి ఎల్లుండి రామని చెప్పి మీది కోద్దాం!" అన్నాడు సుబ్బయ్య అన్నం తింటూనే.

"కూసోయ్యా! నిలబడే మాట్లాడతన్నావ్ కూసోక!" అంది మంచంమీద వున్న వాళ్ళ నాయనమ్మ.

"ఎట్ట వుందే నీకూ? ఇప్పుడు కొద్దిగా ఉశారుగా వుందా?" మంచం మీద ఆమె పక్కగా కూర్చుంటూ అడిగాడు అంజయ్య.

"ఏం ఉశార్లే? ఇంక లేచి నడవబోతానా, తిరగబోతానా? తొందరగా పోతే బాగుండు అనిపిస్తుంది! ఉండి మాత్రం ఇంక ఏం చేయాలె?"

"అట్ట అనవాకే! మనం కావాలని పుట్టామా, కావాలని పోతామా? ఎంతకాలం రాసిపెట్టి వుంటే అంతకాలం వుండాలగా!"

"అంతేలే. పిల్లలు బాగుండారా? ఏందీ వాళ్ళు ఈ మద్దెలకి అసలు రాటంలా?"

"పిల్ల ఎదవలు గదా! ఎక్కడ గుబులు మళ్ళితే అక్కడే! వాళ్ళ ఆటలేందో, పాటలేందో!" అన్నాడు అంజయ్య.

"ఎల్లుండి పొద్దునపోయి కోద్దాంలేరా మీది!" అన్నం తిని బయటకి వచ్చి, నీళ్ళు పుక్కిలించి వూస్తూ తమ్ముడితో చెప్పాడు సుబ్బయ్య.

"సరేలే!" అన్నతో అని, "ఎల్తన్నానే!" అని నాయనమ్మకి చెప్పి వెళ్ళిపోయాడు అంజయ్య.

* * *

సుబ్బయ్యా, అంజయ్యా ఇద్దరూ అన్నదమ్ములు. చెరి రెండు ఎకరాల పొలం వుంది.

పొలం పనిలో అవసరమైనప్పుడు బదుళ్ళు చేసుకుంటారు. వాళ్ళ పొలంలో పని లేనప్పుడు కలిసిమెలిసే కూలికిపోతుంటారు.

అన్నదమ్ములు ఇద్దరూ ఒకరంటే ఒకరు ఇష్టంతోనూ, ప్రేమతోనూ ఆప్యాయానురాగాలతోనూ వుంటారు.

వీళ్ళ అమ్మా నాన్న వెళ్ళి కూతురి వద్ద వుంటున్నారు. అల్లుడికి చేపల చెరువులు వున్నాయి. అతను రాత్రిపూట చెరువుల దగ్గరకి వెళ్ళిపోతుంటాడు. సంపాదన కూడా బాగుంది. వీళ్ళు కూతురికి తోడుగా వుండటానికి వెళ్ళి, అక్కడే అల్లుడి పొలం పనులు కూడా చేయిస్తూ ఉన్నారు.

వీళ్ళ నాయనమ్మ వృద్ధురాలు. ఆమె పెద్ద మనుమడు సుబ్బయ్య వద్ద వుంటోంది. ఇటీవలే మంచంలో పడింది.

ఉన్న ఇల్లు మరీ చిన్నది కావడంతో ఆ ఇల్లు అన్నకి వదిలి, వేరే స్థలంలో పూరిల్లు వేసుకుని అంజయ్య అక్కడ వుంటున్నాడు.

మూడో రోజు అన్నదమ్ములు ఇద్దరితో పాటు అంజయ్య భార్య కూడా వెళ్ళి ముగ్గురూ కందికోత మొదలు పెట్టారు. కోత కోస్తూనే మాటల్లో పడ్డారు.

"పంచాయతీ ఎలక్షన్లు వచ్చినయ్యిగా! ఈసారి పోటీ గట్టిగా వుండేటట్టు వుంది చూడబోతే!" అన్నాడు అంజయ్య

"గట్టి పోటీనా, పాడా? పోయినసారి రిజర్వేషన్ కాబట్టి మాదిగ రూతుని పెట్టి గెలిపిచ్చుకున్నాం! ఈసారి రిజర్వులేదు కాబట్టి కొండారెడ్డే నిలబడ్డాడూ, తేలిగ్గా గెలుస్తాడు!" సుబ్బయ్య అన్నాడు.

"గెలవాల్సిందే! ఈసారి అంత తేలిక్కాదులే! జనం ఎప్పుడూ ఎర్రితనంగానే వుండరు! జనంలో బాగా మార్పు వచ్చింది. అంతకుముందు ఐదేళ్ళూ ఆయనే! ఈ ఐదేళ్ళూ పేరుకి పెశిరెంటు రూతుకానీ పెత్తనం చేసిందంతా కొండారెడ్డేనాయె! ఆయన పెత్తనం చేసిన ఈ పదేళ్ళలో వూరికి ఇదిగో ఈ చిన్న పని చేసానూ అని చెప్పమను! చింతాకంత పని చేసాడూ! పైగా వూరిని నాశినం చేసి పెట్టాడు. పంచాయతీలో ఎంతడబ్బు తిన్నాడూ, ఎంత కతా! ఓర్నాయినో... ఎక్కడెక్కడి డబ్బూ చాలకపోయె!"

"నీ పాసుకూలా! అట్ట వుండిద్దిరా నువ్వు మాట్టాడ్డం! ఆయన సొంత డబ్బు పోగొట్టుకోకుండా వుంటే చాలు, తినే ఎవారం తరవాత! ఆయన అట్ట వుంటాడు కానీ ఒకరి సొమ్ము పైసా ఆశించే మనిషి కాదురా! తన సొమ్ము పోగొట్టుకునే వాడే! ధర్మరాజయితే... ఆయన రూపాయి ఎరిగి వుండాడంట్రా? ఇవన్నీ జనం పుకార్లు! అసలుజనం ఏందిలే, ఈ పుకార్లు అన్నీ పుట్టించింది రాజయ్య చౌదరిగాడి పనే! వాడికి ఈజన్మలో గెలిచే రాత లేదు. ఊళ్ళో జనం సొమ్ము తిని ఎగేసాడూ! వాడు ఒక నాయకుడూ, వాడి వెంట కొంత జనం! ఛ ఛ.... వాణ్ణి చూస్తుంటేనే మండిపోతండిద్ది!"

"ఊరుకో అన్నో! ఆయన యేపారంలో దెబ్బతిన్నాడు కానీ కావాలని ఎగెసాడేంది? ఈయన జనంకంటికి తీసుకున్న డబ్బులు ఇయ్యలేక ఎగేసినట్టు కనపడతన్నాడూ, కొండారెడ్డి కనపట్టంలా! తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చే ఎవారం అసలు కొండారెడ్డికి తెల్సా? అవసరం అని చెప్పి ఎంత మంది దగ్గర ఎన్నివేలు తీసుకున్నాడూ! ఒక్కరికైనా తిరిగి ఇచ్చాడా? నువ్వు ఎన్ని అయినా చెప్పు అన్నా... కొండారెడ్డి కంటే రాజయ్య చౌదరి వెయ్యి రెట్లు నయం! కొండారెడ్డికి ఎంత సేపూ మింగుదామనే నాయె!"

"నువ్వు ఆ బజారుకి చేరిన తరువాత వాళ్ళ సావాసం పట్టావు. వాళ్ళు బాగా నూరి పోసార్రా! రాజయ్య ఎవారం పూర్తిగా తెలవదు నీకు! వాడు గుడినీ, గుడిలో లింగాన్నీ మింగాలనుకునే రకం! వాడు పెద్ద చెయ్యిరోయ్!"

"కొండారెడ్డి కంటేనా"

"మీరింకా వూరుకోండయ్యో! వాళ్ళు ఇద్దరూ ఇద్దరేలే! ఒకర్ని మించిన వాళ్ళు ఒకరు! గొర్రెలు తినేవాళ్ళు

...యితే బర్రెలు తినేవాళ్ళు ఇంకొకరు! వాళ్ళ కోసం ...కు ఎందుకు తగాదా? వాళ్ళ ఇద్దరిలో ఎవరూ మనకి ...రగబెట్టింది లేదు. మన చాకిరీ మనకి తప్పదు. వాళ్ళ కోసం మీకు ఎందుకు రభస?" అంది కంది కోస్తున్న అంజయ్య భార్య.

"నీ గోలేందే?" అన్నాడు అంజయ్య

''అది కాదవమ్మాయి...'' తనని సమర్ధించుకుంటూ సుబ్బయ్య ఏదో చెప్పబోతుండగనే అందుకుంది ఆమె.

"ఇంక వాళ్ళ ఎవారం మనకి వద్దులే బావా! ఎవరూ మనకి చేసింది లేదూ, పెట్టింది లేదూ! వాళ్ళ కోసం మనకి వాదన ఎందుకు, పని చెడగొట్టుకుని?"

ఆమె మాటలతో ఇద్దరూ మరో మాట లేకుండా అప్పటివరకూ జరిగిన వాదన కారణంగా ముఖం ముడుచుకుని కంది కోయడంలో మునిగిపోయారు.

అంజయ్య కట్టుకున్న పూరిల్లు రాజయ్య చౌదరి ఇంటికి దగ్గరగా వుంటుంది. ఇంటి ముందుగా వస్తూ, పోతూ కనపడిన ప్రతిసారీ రాజయ్య నవ్వుతూ పలకరిస్తూ వుండటంతో సాన్నిహిత్యం ఏర్పడింది అంజయ్యకు రాజకీయ ఎత్తుగడో, రాజయ్య లక్షణమో ఓట్లు రాబట్టుకోవడానికి రాజయ్య ప్రతి ఒక్కర్నీ పేరుపేరునా నవ్వుతూ పలకరిస్తూ గౌరవంగా మాట్లాడతాడు.

ఊళ్ళోని ప్రజలకి తాగడానికి మంచినీళ్ళు లేవు. ఊర చెరువు నీళ్ళు తాగాల్సిందే! ఇక మంచి రోడ్లు అనే మాట పూరి ప్రజల వూహకి కూడా అందని విషయం!

ఎన్నికలు సమీపించాయి. పోటీ ఉధృతంగా వుంది.

ఎవరు గెల్చినా చాలా తక్కువ ఓట్లతోనే అనే విషయం రెండు గ్రూపుల వాళ్ళకీ అర్ధమైపోయింది.

పోటాపోటీగా డబ్బు వెదజల్లుతున్నారు. డబ్బు ఖర్చు పెట్టడంలో ఎవరూ వెనుకంజ వేయడం లేదు.

ఇక సారాయి మాట చెప్పాల్సిన పని లేదు. తాగిన వాడికి తాగినంత!

ఊళ్ళో తాగడానికి స్వచ్ఛమైన నీటి చుక్క లేదు కానీ సారాయికి మాత్రం కొదువ లేదు. ఏరులై పారుతోంది.

తాగుబోతులకి చెప్పలేనంత ఖుషీగా వుంది. ఊరికే వస్తోంది కదా అని చాలా మంది కొత్త వాళ్ళు కూడా కొత్తగా నేర్చుకుని తాగడం మొదలు పెట్టారు. వాళ్ళకి ఉత్సాహంగా వుంది. ఇప్పుడు ఉచితంగా వస్తున్నది ...పు ఉసురు తీస్తుందని తెలియదు.

ఓటర్ల లిస్టు ముందు పెట్టుకుని చూసుకున్న అభ్యర్థుల గుండెలు దగదడలాడాయి.

ఇద్దరికీ దాదాపు సరిసమానంగానే ఓట్లు వస్తున్నాయి. ఎన్నిసార్లు చూసినా, ఎన్నిసార్లు కూడినా, ఎన్నిసార్లు తీసివేసినా ఓట్లు సమానంగానే కనపడుతున్నాయి తప్ప తేడా రావడం లేదు.



తమ వెంటే తిరుగుతూ ఎదుటి ముఠాకి ఓట్లు వేసేవాళ్ళు ఉంటారు. కొన్ని జారిపోయే ఓట్లు వుంటాయి.

ఏది ఏమైనా ఎదుటి పక్షం ఓట్లు కొన్ని అయినా రాబడితేనే తప్ప గెలుపు కష్టం అని ఎవరికి వాళ్ళే నిర్ణయించుకున్నారు.

కొండారెడ్డి సుబ్బయ్యని గదిలోనికి పిలిచాడు.

"పరిస్థితి చెప్పలేని విధంగా వుందిరా! అటు వక్కనించి కొన్ని ఓట్లు అయినా మనం సంపాయించుకోలేకపోతే గెలవడం కష్టం. చాలా గట్టిపోటీ! ఇవి చావు బతుకుల ఎన్నికలేరా!"

"చెప్పు రెడ్డీ..... నువ్వు ఎట్ట చెయ్యమంటే అట్ట చేద్దాం! ముందు మనం గెలవాల. తరవాత ఎవారం తరవాత! గెలవకపోతే ఇంక రాజకీయాలు అనవసరం!"

"మంచిమాట అన్నావురా! పదేళ్లు పెత్తనం, అధికారం చలాయించి గెలవకపోతే ఇంక ఎందుకురా రాజకీయాలు? నీలాంటి నమ్మకస్తులు కొద్దిమంది వున్నా మనం తేలిగ్గా గెలుస్తాం రా!"

తనని గదిలోనికి పిలిచి ప్రత్యేకంగా మాట్లాడాడు. పైగా పొగడ్డంతో సుబ్బయ్య ఛాతీ ఉప్పొంగిపోయింది.

"చెప్పురెడ్డీ... ఎట్టచేద్దాం?"

"ఎలాగైనా మీ తమ్ముడి ఇంట్లో రెండు ఓట్లు మనకి వచ్చేలా చేయాల్రా! డబ్బు ఎంత కావాలంటే అంత ఇద్దాం. డబ్బు వద్దంటాడా, ఏ పని కావాలంటే ఆ పని క్షణాల్లో చేసి పెడదాం. వాడికి ఇల్లు కావాలంటే శాంక్షను చేపిద్దాం!"

"వాడు మన మాట వినేటట్టు లేదు రెడ్డీ! వాళ్ళ వైపు గట్టిగా నిలబడి తిరుగుతున్నాడు"

"పైకి తిరిగినా బూత్‌లోపలకి వెళ్ళిన తరువాత మనకి ఓటెయ్యమని చెప్పి ఒప్పించాల్రా! డబ్బు చేదయిద్దీ? అటు వైపే తిరగమను, డబ్బు తీసుకుని ఓట్లు మాత్రం మనకి వెయ్యమను! మూడో కంటివాడికి తెలియనియ్యం. పెద్దవాడివి, నువ్వు నచ్చచెబితే కాదనడు!"

"కష్టం రెడ్డీ. వాడు మనకి ఓటెయ్యడు. అయినా అడిగి చూస్తా. తప్పేముంది? ఏమంటాడో?"

ఆ రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత సుబ్బయ్య తమ్ముడి ఇంటికి వెళ్ళాడు.

నిద్రపోతున్న తమ్ముడ్ని లేపి మాటలు పెట్టాడు. చాలాసేపు మాట్లాడి చివరకి అసలు విషయాన్ని కదిపాడు డబ్బు ఎరతో.

"ఛఛ... డబ్బులేందన్నా! నేను డబ్బుకి అమ్ముడు పోయేవాడ్ని కాదు. అది దరిద్రపు పని! అట్ట అమ్ముడుపోయే మెతక ఎవారం నాకు లేదు. నీకు వుంది! ఉండబట్టే నా దగ్గరకి వచ్చావు. నువ్వు ఇస్తానన్న డబ్బుకి రెట్టింపు తెచ్చిస్తా! నువ్వూ, వదినా రాజయ్య చౌదరికి వెయ్యండన్నా!" అంజయ్య శాంతంగానే అయినా కఠినంగా అన్నాడు.

అవమాన భారంతో మరోమాట మాట్లాడకుండా సుబ్బయ్య లేచి వచ్చాడు.

* * *

తెల్లవారితేనే ఎన్నికలు.

అర్ధరాత్రి దాటిన తరవాత మబ్బులు లేచి కుండపోత వాన కురిసింది.

ఉదయం 7 గంటలనించీ ఒంటిగంట వరకూ పోలింగ్

జనం కొత్తబట్టలు వేసుకుని, తమ ప్రతినిధిని ఎన్నుకోవడానికి ఆనందంగా పోలింగ్ బూత్ వద్దకి వెళ్తున్నారు. బూత్‌లకి దూరంగా రెండు ముఠాల వాళ్ళూ టెంట్స్ వేసుకుని నెంబర్ స్లిప్స్ పంచుతూ, ఓట్ చేయడానికి వచ్చిన వాళ్ళని బతిమాలుకుంటూ ఎన్నికల గుర్తులు చెబుతున్నారు.

రాత్రి వానకి వాతావరణం ముసురుగా వుండటంతో పాటు సన్నటి జల్లులు ఆగిఆగి పడుతున్నాయి.

ఓటర్లని చేర్చడానికి ఆటోలూ, రిక్షాలూ, జీపులూ జోరుగా తిరుగుతున్నాయి.

సుబ్బయ్య పోలింగ్ బూత్ వద్ద హడావుడి పడిపోతున్నాడు.

అంజయ్య ఉదయం 8 గంటల ప్రాంతంలో సుబ్బయ్య వాళ్ళ ఇంటికి వెళ్ళాడు. వాళ్ళ వదిన పాలు పోసి రావడానికి కేంద్రానికి వెళ్ళింది.

"నాయనమ్మా... ఆటో తెచ్చా...ఓటు వేసి వద్దువురావే!" అన్నాడు అంజయ్య ముసలమ్మతో.

"కొద్దిసేపు ఆగి వస్తానయ్యా!"

"కొద్దిసేపు ఆగితే అక్కడ జనం ఎక్కువ అవుతారు. నువ్వు వుండలేవు. ఇప్పుడు జనం పెద్దగా లేరు. నువ్వు తొందరగా తిరిగి రావచ్చు" అని ముసలమ్మని బలవంతంగా ఒప్పించి, ఎత్తుకుని ఆటోలో కూర్చోబెట్టి బూత్ దగ్గరకి తీసుకువచ్చాడు.

ముసలమ్మని అంజయ్య తీసుకురావడం చూసి ఒకరు సుబ్బయ్యకి విషయం చెప్పారు.

ఆటో బూత్ దగ్గరకి రావడానికి వీల్లేదు కాబట్టి కనీస దూరంలో ఆపి ముసలమ్మని అంజయ్య, మరొకరూ చేతుల మీద ఎత్తుకుని బూత్ దగ్గరకి తీసుకువస్తున్నారు.

సుబ్బయ్య పరుగు పరుగున అంజయ్య దగ్గరకు వచ్చాడు. సుబ్బయ్య వెంట పార్టీ వాళ్ళు ఒక గుంపు వున్నారు.

"అదేందిరా... నాయనమ్మని నువ్వెందుకు తీసుకొచ్చా? అసలు నువ్వు ఎవుడివిరా తీసుకురావడానికి?" సుబ్బయ్య కోపంగా అడిగాడు.

"నీకే కాదు నాయనమ్మ, నాక్కూడా నాయనమ్మే! నీకు ఎంతో నాకూ అంతే!"

"నాయనమ్మ వుంటుంది నా దగ్గిర! ఆమె మంచీ చెడ్డా చూసేది నేను. అసలు నీకేం సమ్మంధం?"

"నువ్వేం పూరక చూట్టంలా! ఎకరం పొలం తింటా చూస్తన్నావు!"

"ముందు దించు!" అని వాళ్ళ చేతుల్లోనించి బలవంతంగా ముసలమ్మని లాగిదించారు.

"నువ్వు ఎవుడివిరా, నీదేందిరా?" అంటూ అప్పటికే అక్కడ చేరిన రెండు ముఠాల కుర్రవాళ్ళూ ఒకర్ని ఒకరు తోసుకోవడం మొదలుపెట్టారు.

అంజయ్యకీ, సుబ్బయ్యకీ వాదన పెరిగింది.

ఒకర్ని ఒకరు గుండెల మీద చేయివేసి నెట్టుకోవడం మొదలు పెట్టారు. ఆ నెట్టుకోవడంలో సుబ్బయ్య వెనక్కి నెట్టడంతో అంజయ్య జర్రున జారి వెల్లకిలా వెనక్కి పడిపోయాడు.

వేసుకున్న కొత్త బట్టలు బురదమయమైపోయాయి. వళ్ళంతా బురద అయింది.

"మీరు తన్నుకోవాకండ్రా నాయనలారా! నాకు చావన్నా రాలేదేందిరో దేవుడో!" అంటూ ముసలమ్మ పెద్దగా అరుస్తూ ఏడుస్తోంది.

కిందపడిన అంజయ్య లేచివచ్చి సుబ్బయ్య

(మిగతా 23వ పేజీలో)

భూదేవి ఒడి

మిరియాల రామకృష్ణ

నా పరికరం ఓ పార. మా ఆవిడ చేతిలో ఉండేది ఓ తట్ట. నా డ్రస్సు చాలా సింపులు. ఓ తువ్వాలు, ఓ బనీను, ఓ తలపాగా. చెప్పడం మరిచిపోయాను నా నడుముకి చుట్టుకున్న తువ్వాలులో నడుం చుట్టూ ఓ మొలతాడు, దాన్నుంచి బిగించి కట్టిన ఓ గోచీ కూడా నాకు తప్పనిసరి.

మా ఆవిడ కచ్చాపోసుకుని చీర కట్టుకుని చీరకొంగును వెనక్కు దోపుకుంటుంది. పైటని మెడచుట్టూ సింగారిస్తుంది. తల మీద ఓ చుట్ట కుదురూ తప్పదు, దాని మీద ఓ గంపా తప్పదు. గంపదేనికంటారా మట్టి మోయడానికి. ఇప్పుడు నా పార దేనికని మీరడగరు. మట్టిని పెళ్లగించి పోగుచేసి గంపలో పోయడానికి. మా పదేళ్లబ్బాయి గునపం పట్టుకుని వెనకాల బయలుదేరతాడు.

నేనెవర్నో మీకీపాటికే తెలిసిపోయి ఉంటుంది. మా పని ఉప్పరిపని. భూదేవిని మేం పూజిస్తాం. తతిమ్మా దేవతల సంగతి మాకేం తెలియదు.

భూదేవిని పూజించడానికి కారణం మా నాన్న చెప్పాడు. మా అమ్మ చెప్పింది. నేలనంటిపెట్టుకుని ఉండకపోతే మాకు ఆరోగ్యం పాడయిపోతుందట. అందుకే మేం గచ్చులు చేయించుకోడం మానేశాం. నేలవాసన మా ప్రాణం.

అందుకే మట్టిని తవ్వడమంటే మాకు చాలా యిష్టం. పార, గునపం, తట్ట ఉండే మా మట్టి కొంపల్లోకి పాములూ రావు, జెర్రులూ రావు. తేళ్లూ ఉండవు. ఆఖరికి చీమలు కూడా మమ్మల్ని తప్పించుకుపోతాయి.

రోజూ ఒకేలాగ మాకు తెల్లారుతుంది. మేం లేచిన రెండు గంటలకు కానీ సూర్యుడే బైటికి రాడు. నక్షత్రాలు మమ్మల్ని చూడందే వెళ్లిపోవు. మాకు గడియారం అక్కర్లేదు. కోడి కూడా కూయనక్కర్లేదు. మేం పడుకున్న నేలే మమ్మల్ని లేపుతుంది. మట్టి మమ్మల్ని జోకొడుతూ ఉంటుంది.

* * *

ఉప్పాడ సముద్రతీరం నుంచి కాకినాడ మేం గుంపులుగా వచ్చేసి ఓ ఇరవయ్యేళ్లయింది. ఈ ఇరవయ్యేళ్ల నుంచీ మా శ్రమ లేనిదే ఏ పునాదీ ఎవ్వడూ తవ్వుకోలేదు. ఇప్పుడు ఈ పట్నంలో చాలా మేడలు లేచాయి. మా వాళ్లే ఏ మేడ పునాదిలోనైనా ముందుగా కొట్టిన కొబ్బరికాయ ముక్కల్ని తిన్నారు.

పునాది తవ్వడానికి ముందు అడవిలాగున్న స్థలంలో తుమ్మ చెట్లు నరకాలన్నా మమ్మల్నే పిలుస్తారు. పాము పుట్టలు తీసేయాలన్నా మమ్మల్నే పురమాయిస్తారు.

"మీ కూలీవాళ్లంతా ఎక్కడ నివసిస్తున్నారు? మిమ్మల్ని పిలవాలంటే ఎలా?" ఓ ఇంజనీరు గారు ఓ రోజున నన్ను అడిగారు.

"మా ఇళ్లకు మీరెక్కడ రాగలరండీ. భానుగుడి దగ్గర ఇటుకా, ఇసుకా అమ్మే వాళ్లకి చెబితే చాలు. వాళ్ళే మాకు కబురంపుతారు" ఆయన అంతటితో ఊరుకోలేదు.

"భానుగుడి తెలుసు. ఆ ఇటుకలూ, ఇసుకా అమ్మే ఆయనగారూ తెలుసు. కానీ ఆయన ద్వారా మిమ్మల్ని పిలిపించుకోడం నాకిష్టం లేదు"

"అయితే మీ ఆఫీసెక్కడో చెప్పండి. రోజూ కూలి పని అయిపోయిన తర్వాత వచ్చి సాయంత్రం మీకోసారి కనిపించిపోతూంటాను"

"ఆ టైములో నేనుండనేమో! నాకు కావలసింది మీ మకాములు ఎక్కడా అని?"

"మా మకాములదాకా వస్తే మీరు కూచోడానికి కూడా జాగా దొరకదు మీకు. నుంచుని మాటాడాలి"

"ఎంచేత?"

"నాలుగొందల గజాల స్థలం మేం అద్దెకు తీసుకున్నాం. ఎనిమిది కొంపలు వేసుకున్నాం. అద్దెకిచ్చినాయనకు రోజూ ఎనమండుగురం మా కూలీలోంచి తలో అయిదు రూపాయలూ ఇచ్చేసుకోవాలి. ఆయనకు ఆ స్థలం మీద రోజుకు నల రూపాయలు వస్తాయి"

"అలాగా చిత్రంగా ఉందే! నాలుగువందల గజాల స్థలానికి నెలకు పన్నెండు వందల రూపాయల అద్దె వస్తుందా?"

"అదంతేనండి!"

'ఆయన మీకు అప్పులు కూడా ఇస్తాడా?'

"మా పిల్లల పెళ్లిళ్లకి ఆయనే అప్పులిస్తాడండి. అవి కూడా రోజువారీ వాయిదాల మీదే కట్టేయాలండి"

"ఆయన ఎక్కడుంటాడు? చిరునామా ఏమిటి?"

"ఆయన రోజూ సాయంకాలం 6 నుంచి 8 దాకా మా యిళ్ల దగ్గర నుంచుంటారు. ఆ టైములో మా దగ్గర వసూళ్లయి పోగానే మోటారుబండి మీద వెళ్లిపోతాడు. ఏదో పక్కనున్న ఊరు నుంచి వస్తాడండీ. ఆయన గురించి అంతకన్నా ఎక్కువగా అడక్కండి"

* * *

ఏ.సి. కారుల్లో తిరిగే ఇంజనీరు గారు వారం రోజుల తర్వాత మా నివాసం పట్టుకోగలిగారు.

"అయ్యగారెవరో వచ్చారు రా"

"మన ఇళ్లకెవరు వస్తారు లేరా"

మా వాళ్లు చుట్టలు కాల్చుకుంటూ మాటాడుకుంటున్నారు.

"మీ ఇంటికి వస్తే కూచోడానికి స్థలం లేదని చెప్పావు గదా! నేనిప్పుడు నా కారులోనే కూచుని మాటాడటానికని వచ్చాను."

"చెప్పండి సార్"

"నీ పేరేమిటి?"

"కోటిపల్లి సోమయ్యండి"

"సోమయ్యా! ఈ నాలుగు వందల గజాల స్థలం ఎవరిదో తెలుసా? దేవస్థానం వారిది. నువ్వంటావేం భూదేవుడిదన్నమాట. మీరు ఈ స్థలంలో ఇరవయ్యేళ్ల నుంచీ ఉంటున్నారు. ఈ స్థలం మీకే చెందుతుంది"

"అదెలాగండీ! స్థలం యజమాని దయ్యం వస్తే మేం తప్పించుకోగలమా?"

"వారం రోజులు మీరు పనిలోకి వెళ్లడం మానేయండి. ఈ నేలలో ఏదో దోషం ఉందనీ, దానివల్ల మీకు కడుపునొప్పి వస్తోందనీ చెప్పండి వెంటనే ఖాళీ చేసి పోండంటాడు"

"ఎక్కడికి పోతామండీ!"

"నేను ఏ అద్దె తీసుకోకుండా తిమ్మాపురంలో నా స్థలం ఇస్తాను. నేను కడుతున్న మేడల వద్ద పని ఇస్తాను. నా వాగ్దానం గురించి భూదేవి మీద ప్రమాణం చేసి చెప్పకుండా ఉండిపోండి"

"మాకెక్కడయితేనేం భూదేవి అనుగ్రహం కావాలి. భూమినంటుకుని బ్రతికినన్నాళ్లూ మాకు రోగాలు రావు. ఈ పారలూ, ఈ గునపాలూ ఈ తట్టలూ మా సత్యాలు"

"అది మీ విజ్ఞానం కూడా" అన్నాడు ఇంజనీరు. ★

ాగి రమ్మంటే తన ఆరోగ్యానికి పడదంటుంది. భర్తతో
ళ్ళి పాలు తాగి రమ్మంటే తాను చిన్న పిల్లను
ాదంటుంది. ఎన్నిసార్లు చెప్పినా ఏదీ వినలేదు.

అందుకే చివరిసారిగా ఇద్దరూ కలిసి ఏదైనా
నిమా చూసిరండి అన్నారు జడ్జి. అరగంటసేపు
తాయించాక సినిమాకు వెళ్ళేందుకు శ్రీదేవి అంగీకరిం
ంది. కానీ మ్యాట్నీషో మొదలైన 15 నిమిషాలకే ఆమె
యేటర్ నుంచి బయటకు వచ్చింది. భర్త తనతో
సభ్యంగా ప్రవర్తించినందుకే అలా మధ్యలోనే లేచి
యటకు వచ్చినట్లు కోర్టుకు వెళ్ళి జడ్జిగారికి చెప్పిందామె.
ర్యతో భర్త అసభ్యంగా ప్రవర్తించటం అనేది ఉంటుందా
ని ఆశ్చర్యపడటం న్యాయమూర్తి వంతు అయింది.
ారాయణ భార్య చేతిని తాకడమే అసభ్య ప్రవర్తన!

ఇవన్నీ చూస్తే ఆమెకు భర్తతో కాపురం
యటం ఇష్టంలేదని కోర్టుకు అర్థమయింది. 15 రోజులు ఆలోచించుకొని రావాలని కేసును వాయిదా వేశారు. చివరిసారిగా అవకాశం ఇస్తున్నామని ఫ్యామిలీ కోర్టు జడ్జి శ్రీదేవికి చెప్పారు.

శ్రీదేవి అలా ఎందుకు ప్రవర్తిస్తున్నదో నారాయణకు అర్థం కాలేదు. అతని తల్లిదండ్రులకు అర్థం కాలేదు. ఆమెతో పని చేసే తోటి ఉపాధ్యాయులకు కూడా ఆమె అర్థం కాలేదు. ఆమె తల్లిదండ్రులు మాత్రం ఆమెను సమర్థిస్తూ ఆమె జీవితానికి సంబంధించిన నిర్ణయాలను ఆమే తీసుకుంటుందని అన్నారు. చివరికి జడ్జిగారికి కూడా ఆమె మాటలు, చేతలు అర్థం కావటం లేదు. భార్యాభర్తలిద్దరికీ ప్రభుత్వ ఉద్యోగాలున్నాయి. చక్కగా కలిసి ఉండి కాపురం చేసుకుంటే చాలు గదా అని అందరూ అనుకున్నారు. ఎందరు ఎన్నిరకాలుగా నచ్చచెప్పినా శ్రీదేవి వినలేదు.

నారాయణ రెండుమూడుసార్లు ఆమెతో మాట్లాడినప్పుడు - ఇద్దరి సమ్మతిపై విడాకులు తీసుకుందామా? అని అడిగాడు. శ్రీదేవి మౌనంగా ఉండిపోయింది. విడాకులు అనగానే వ్యతిరేకించాల్సి ఉండగా ఆమె మౌనం వహించటం నారాయణకు మరింత నమ్మకం కలిగించింది. తన లాయర్‌ను సంప్రదించి తామిద్దరు సంతకాలు చేస్తే విడాకులు ఆరు నెలల్లో వస్తాయని తెలుసుకున్నాడు. అదే విషయం భార్యకు ఫోన్ చేసి చెప్పాడు. ఆమె అందుకు అంగీకరించింది.

స్వతంత్ర జీవితం గడపాలని ఆశిస్తున్న శ్రీదేవికి భర్తతో విడాకులు తీసుకోవటం తప్పదని తోచింది. తాను కూడా కోర్టుకు పదే పదే తిరగలేదు. ఇద్దరూ కలిసి విడాకులు కావాలని కోరటంతో ఆరు నెలలు గడిచాక కోర్టు వారికి విడాకులు మంజూరు చేసింది. శ్రీదేవికి వివాహ 'బంధం' అంటే ఇష్టం లేకనే జడ్జి అడిగినప్పుడు దాని అర్థం చెప్పలేదు.

★

వైరం

(19వ పేజీ తరువాయి)

ంద కలపడ్డాడు.

అంతలో పోలీసులు వచ్చి లాఠీలతో గుంపుని
దరగొట్టి అన్నదమ్ముల్ని వేరుచేసారు. అయినా
న్నదమ్ములు అరుచుకుంటూనే వున్నారు.

"నోర్మూయ్యండ్రా! మక్కెలు విరుగుతాయి
క్కడ వుంటే!" అని పోలీసులు లాఠీలు ఝులిపించి
ువ్వు ఓటు ఎవరికి వేస్తావు ముసలమ్మా?" అడిగారు
ుసలమ్మని.

"నా పెద్ద మనమడు సుబ్బయ్య ఎట్టచెబితే
ట్ట యేస్తానయ్యా! కూలబడిన ఓట్లు, ఈ ఓట్లు మా
ావులికి వచ్చినయ్యి!" తిడుతూ అంది ముసలమ్మ.

"థూ... నీ... నిన్ను ఇంటికాడ నించి
చ్చినందుకైనా నేను చెప్పినట్టు ఏస్తానన్లేదు కదే! నీ
ుఖం చూస్తేనే పాపమే!" అని అంజయ్య పెద్దగా
ుసలమ్మని తిడుతూ విసురుగా వెళ్ళిపోయాడు.

స్వల్ప ఘర్షణలూ, కొట్లాటలతో ఎన్నికలు
ుగిసాయి.

సాయంత్రానికి ఫలితాలు చెప్పారు.

రాజయ్య చౌదరి ఆరు ఓట్ల మెజారిటీతో
గ్గాడు.

రాత్రికి విజయోత్సవ వూరేగింపు

ఎప్పుడూ తాగని అంజయ్య బాగా తాగాడు.

సుబ్బయ్య ఇంటి ముందుకి వూరేగింపు
చ్చేసరికి రాజయ్య చౌదరి వర్ధిల్లాలనీ, కొండారెడ్డి
శించాలనీ పెద్ద పెద్దగా గొంతు పగిలిపోయేలా
ినాదాలు ఇచ్చాడు.

ఎన్నికల రోజు మొదలు అన్నదమ్ముల మధ్య
చ్చుగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి వచ్చింది. ఇద్దరి మధ్యా
గ, ద్వేషం, కసి ఏర్పడిపోయింది.

* * *

ఎనిమిది నెలలకి ముసలమ్మ మరణించింది.

అంజయ్య చివరి చూపులకి వెళ్ళలేదు.

ఊరినించి వాళ్ళ అమ్మా, నాయన వచ్చారు.

వాళ్ళ అమ్మ అంజయ్య ఇంటికి వచ్చి
ిడిగింది. "మీ నాయనమ్మని కడసారి చూద్దువురారా! ఈ పంతాలూ, పట్టింపులూ ఎల్లకాలం వుంటయంట అబ్బాయి? వాళ్ళు ఎవరికోసమో మీరు తగాదా పట్టం, తన్నుకోటం ఏందీ? ముందు నువ్వులే, నాయనమ్మని చూసి వద్దువు! పని ముగిసిన తరవాత ఎట్టోకట్ట చావండి! చుట్టాలూ, పక్కాలూ నోట్లో వూస్తార్రా?"

"ఎందుకు వూస్తారేందే? ఆ ముసిల్దాన్ని నేను చూడను. తీసకపోయి పారెయ్యండి. ముసల్ది వందలమంది ముందు నా పరువు తీసి పారేసింది. ఇంక దాన్ని చూసేది ఏందీ? పైగా వాడి గడప తొక్కాలి! నాకు వూపిరి వున్నంత కాలం వాడి గడప కాదు, వాడి ముఖం కూడా చూడను. వాడెవుడో, నేనెవుడ్నో?".

"అయ్యేం మాటల్రా?"

"అసలు వాడూ, మీరూ ఒకటేనే! ఆ రోజు నన్ను బురదలో పడేసి కొడితే మీరు ఎవరైనా ఏం పని అని అడిగారూ?"

'ఆ ఎవారం ఇప్పుడు ఎందుకులే? వాళ్ళూ వాళ్ళూ బాగానే వున్నారు. మధ్యలో మీకు వచ్చింది తెగులు! చిన్నప్పుడు మీ నాయనమ్మ ఎట్టసాకిందిరా నిన్నూ! ఆమె సాక్కపోతే పెద్దవాడివి అయ్యేవాడివేనా నువ్వు? చివరి చూపులకి రారా! నీ కోసమే ఉంచారు. దూరపు చుట్టాలు కూడా వచ్చారు!"

"నేను రాను" అన్నాడు మొండిగా అంజయ్య.

"నీ మతమే నీది! నీ పెడద్దరమే నిన్ను నాశినం చేసిద్దిరా!" అని వాళ్ళ అమ్మ తిట్టివెళ్ళిపోయింది.

* * *

ఎన్నికలు జరిగిన నెల రోజులకి పంచాయతీలో కొండారెడ్డి చేసిన లొసుగులూ, అవినీతి పురాణాలూ ఒక్కొక్కటిగా బయటపడసాగాయి.

సైడు కాలువలు తవ్వకుండానే తవ్వించినట్టూ, రోడ్లూ వేయకుండానే వేయించినట్టూ, ఒక బావితవ్వకుండానే తవ్వించినట్టూ ఏమీ చేయకుండా డబ్బు డ్రా చేసుకున్నాడు.

వీధి లైట్లకి కట్టాల్సిన కరెంటు బిల్లులు కట్టలేదు.

మొత్తం మీద కొండారెడ్డి పంచాయతీ సొమ్ము లక్షలు తిన్నట్లు తేలింది.

పోయినసారి ప్రెసిడెంటు రూతు కాబట్టి ఆమెని ఇరికించవచ్చు. అయినా కొండారెడ్డి తప్పించుకోవడం కష్టం.

రూతుకి ముందు ఐదేళ్ళ ఆయన పాలనలోని బండారాలు కూడా కొన్ని బయటపడుతున్నాయి.

ఏదైనా కొండారెడ్డి కొంప మునిగే పరిస్థితి వచ్చింది.

అధికారం రాజయ్య చౌదరి వాళ్ళ పార్టీ చేతిలో వుంది. ఎం.ఎల్.ఎ. కూడా రాజయ్య చౌదరి పార్టీ మనిషే!

కొండారెడ్డి తనని కాపాడమని ఎంఎల్ఏ దగ్గరకి వెళ్ళాడు.

"ఇక ఎప్పుడూ మీ పార్టీలోనే వుంటానుసార్! మీరు చెప్పినట్లు చేస్తాను. నా మనుషులు అందరి ఓట్లూ ఎప్పుడూ మీకే వేయిస్తాను. నన్ను ఈ గండం నించి కాపాడండి!" కొండారెడ్డి ఎం.ఎల్.ఏ.ని వేడుకున్నాడు.

ఎం.ఎల్.ఏ. ఆలోచించాడు. రెండు ముఠాలూ ఏకమైతే వూళ్ళో వున్న మొత్తం ఓట్లు తనకే వస్తాయి. నియోజకవర్గంలో పరిస్థితి కూడా అంత బాగులేదు.

తన వెంట వస్తామనే వాళ్ళని ఎవర్నీ వద్దనకూడదు. వంద ఓట్ల తేడాతో గెలిచిన ఎం.ఎల్.ఏ.లు వున్నారు. ఓడిపోయిన వాళ్ళూ వున్నారు. ఈ కొండారెడ్డి మాత్రం ఆరు ఓట్ల తేడాతోనే కదా ఓడిపోయింది. తనకి ప్రతి ఓటూ అమూల్యమైనదే! చూస్తూ, తెలిసి ఒక్క ఓటునీ పోనివ్వకూడదు.

కొండారెడ్డి మాట తప్పినా తనకి నష్టం లేదు. కొండారెడ్డికి తను చేస్తున్న సాయం కూడా పెద్దగా లేదు. డి.పి.ఓ.కి ఒక మాట చెప్పడమే!

ఎం.ఎల్.ఏ. రాజయ్య చౌదర్ని పిలిపించాడు.

ఆయనతో మాట్లాడి, నచ్చచెప్పి ఒప్పించి, కొండాంరెడ్డికీ, రాజయ్యకీ రాజీ చేశాడు ఎం.ఎల్.ఏ.

* * *

ఇప్పుడు ఊళ్ళో రాజయ్యకి అనుభవం కలిగిన కొండారెడ్డి సలహాదారుడు అయ్యాడు. ఇద్దరూ కలిసి పంచాయతీని శుభ్రంగా దోచుకుని తినడం మొదలు పెట్టారు.

పెద్దభాగం, పెద్ద కంట్రాక్టులు రాజయ్య తీసుకుంటూ, సలహాలు ఇస్తూ సాయం చేస్తున్నందుకు కొండారెడ్డికి, చిన్న కంట్రాక్టులూ, ఇంకా తను తినే దాంట్లో కొద్ది భాగం ఇస్తున్నాడు.

నాయకులు ఇద్దరూ భాయ్‌భాయ్ అయ్యారు కానీ, వాళ్ళకోసం పని చేసిన అన్నదమ్ములు మాత్రం వేరైపోయారు. -

★

జీవన దర్పణం...

కొండబాబు

"ఇప్పుడెలారా? సుబ్బునడుగుదామా?" ప్రశ్నించాడు రవి.

"వాడి బొంద.. వాడేమిస్తాడు..? ఇంటి దగ్గర నుంచి తెప్పించుకోవడమే ఉత్తమం" నరేష్ అన్నాడు.

వాళ్ళిద్దరూ రూమ్మేట్స్. స్టూడెంట్స్. డబ్బులు అత్యవసరమయ్యాయి.

"ఇది సాగు సీజన్‌రా... ఇంట్లోనే ఇబ్బంది" రవి నిరాశగా చెప్పాడు.

"మీ క్లాస్‌మేట్ రాఘవను అడిగి చూడు... వాడి దగ్గర ఎప్పుడూ డబ్బులు కనబడుతాయి."

"లేదురా.. వాడు ఎంగిలి చేత్తో కాకిని తోలడు"

ఇద్దరూ మౌనం దాల్చారు.

ఈలోగా వినురుగా లోపలకొచ్చాడు భద్రం. "ఒరేయ్ అర్జెంట్‌గా వెయ్యి కావాలిరా" అన్నాడు.

"నువ్వో మూడు వేలివ్వు. వెయ్యిస్తాను. నీ అవసరమూ... నా అవసరమూ రెండూ తీరతాయి" రవి అన్నాడు నింపాదిగా.

"నీకు రెండువేలు కావాలా? అయితే నా వెయ్యితో కలిపి మొత్తం మూడు వేలు ఎవరినైనా అడగండి" భద్రం అంతవేగంగా బాధ్యత అప్పజెప్పాడు.

"తా దూర సందులేదు మెడకోడోలు" అన్నాడట వెనకటికి ఎవడో!" సురేష్ బదులిచ్చాడు.

* * *

వారి మాటల్లో ఎన్ని రకాలైన సామెతలు దొర్లాయో పరిశీలిస్తే సామెతలు మానవ జీవనానికి దర్పణాలుగా ఉన్నాయని గ్రహించవచ్చు.

మనిషి జీవితంలో అనేక దశలు. ఒక్కో దశలోనూ అనేక మనోభావాలు ఉంటాయి. ఆయా దశలు, మనో పరిస్థితులపైనే కాక, సమాజంలోని వర్గాలు, కులాలు, మతాలు, వృత్తులు, ప్రాంతాలు ఇత్యాది అన్ని అంశాలలో సామెతలు వున్నాయి. జీవన సమరంలో ఏర్పడే పరిస్థితులు, నిత్యజీవితంలోని కుటుంబపరమైన అంశాలు, ఆయా వ్యవహారాలు, సమస్యలు, కుటుంబ సంబంధాలు, బాంధవ్యాలపై కూడా సామెతలు రూపుదిద్దుకోవడం విశేషం. ఆయా సామెతలను బట్టే ఆంధ్ర పరిశోధకులు అనేకులు నాటి జనసామాన్యం పరిస్థితులను ఆకళింపు చేసుకున్నారంటే సామెతలు ఎంతబలంగా సమాజంలో విస్తరించి వున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఎక్కువ సామెతలు వృత్తులు, కుటుంబం, సాంస్కృతిక జీవనానికి సంబంధించినవి అయి ఉంటాయి. సామెతల్లో సామాజిక వైరుధ్యాలు కానరావడం యాదృచ్ఛికం కాదు. ఆనాటి పరిస్థితుల పరిశీలన అన్వయింపుగానే వాటిని అర్థం చేసుకోవాలి. అలాగని అవన్నీ సమగ్రత కలిగినవని అనుకోనవసరం లేదు. కొన్ని ప్రభువర్గ ధోరణుల నుంచో, పురుషాధిక్య వైఖరుల నుంచో సృష్టించబడి ఉండవచ్చు. కాని వాటిల్లో వాస్తవం లేకున్నా కనీసం సమాజాలలోని ఆధిక్య వర్గాల స్వభావాన్ని తెలుసుకోవడానికైనా ఆ సామెత ఉపయోగపడుతుంది.

సామెతగా రూపం సంతరించుకోని మానవ జీవితమే దాదాపు లేదని సామెతలపై పరిశోధనలు చేసిన అత్యధికుల అభిప్రాయం. జీవితాన్ని ప్రభావితం చేసే అన్ని అంశాలలో సామెతలు సృష్టి జరిగివుంది.

ఆయా దేశాల నైసర్గిక స్వరూపాలు, పాడిపంటలు, కాలమానాలు అన్ని సామెతల్లో ప్రస్ఫుటం కావడం తెలుగు సామెతల్లో గమనించవచ్చు.

అలాంటి మానవ జీవితంలోని వేర్వేరు అంశాల సామెతలను ఉదాహరణగా తెలుసుకుందాం.

'ఒకనాటి అదును ఏడాది బ్రతుకు' - పొలం అదునూ పదనూ ఉన్నప్పుడు సక్రమంగా సాగు చేస్తూ ఆ ఏడాది బతుకంతా తిండిగింజలకు లోటు లేకుండా గడిచిపోతుందని భావం. కేవలం వర్షాధారంపై ఆధారపడి సాగు చేసే ప్రాంతాల్లో నేటికీ పరిస్థితి ఇదే.

"ఆర్ద్రలో కురిస్తే దారిద్ర్యం లేదు" - ఆర్ద్ర కార్తెలో వాన కురిస్తే సకాలానికి నీరంది పంటలు బాగా పండుతాయని, దారిద్ర్యం ఉండదని భావం.

'అన్నబలమే అన్ని బలాలూనూ!' - సరైన తిండి దొరికితే ఏ అనారోగ్యం దరిచేరదని, అదే బలిమని చెప్పడం దీని ఉద్దేశం. నేటికీ సరైన కూడులేని జనం ఎందరో ఉన్నారు. వారికి తిండిలేక రోగాలూ ఎక్కువే.

'ఉల్లి చేసిన మేలు తల్లైనా చేయదు' - ఇది వైద్యపరమైన సామెత. ఉల్లిలో మంచి ఔషధ గుణాలున్నాయని భావము. సాంస్కృతిక వారసత్వంగా వచ్చిన సామెతల నుంచే ప్రతి తరమూ ఆ విధంగా ఉల్లిని వాడుతూ వచ్చిందనడం అతిశయోక్తి కాదు. వారసత్వ విజ్ఞానాన్ని ఇలా తరం నుంచి తరానికి మోసుకురావడంలో సామెతల పాత్ర ఎన్నదగినది.

"మనోరోగానికి మందు లేదు' - ఈ సామెత ఆధునిక మానసిక వైద్య విశ్లేషణకు సరి తూగగలదు.

ఇలా మానవ జీవితంలోని అనేక అంశాలను స్పృశించడంలోనూ, విశ్లేషణలను, విజ్ఞానాన్ని అందించడంలోనూ సామెతలు తరాల మధ్య వారధుల్లాంటివి. ★

పాఠక స్పందన

కవర్ స్టోరీ చాలా నచ్చింది

17 మార్చి ఆదివారం అనుబంధంలో ప్రచురించిన 'విశిష్ట రాజకీయ పక్షం సిపిఎం' శీర్షిక చాలా నచ్చింది. సి.పి.ఎం. పుట్టుపూర్వోత్తరాల గురించి తెలిపిన రచయితకు ధన్యవాదాలు. కార్టూన్ కదంబం మమ్మల్ని ఎంతగానో నవ్వించింది. గేయలహరిలో 'అశృతర్పణం' బాగుంది. టూరిస్ట్ గైడ్ 'ఆంధ్రభోజుడు ఏలిన విజయనగరమిదే'లో ఆ అద్భుత నగరం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆదరణకు నోచుకోకపోవడం దురదృష్టకరం. దాన్ని సంరక్షించడానికి ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ పూనుకోవడం హర్షణీయం. అలరించిన కార్టూనోత్సవంలో కార్టూనిస్టుల మనోభావాలు కనిపించాయి.

- పి.ఆర్.చంద్రశేఖర్, సోమల, చిత్తూరు జిల్లా

ప్రజల డబ్బు స్వాహా చేసిన అర్బన్ బ్యాంకులు

మార్చి 10వ తేదీ సంచికలో ప్రచురించిన ముఖచిత్ర కథనం 'అర్బన్ 'స్వాహా'కార బ్యాంకులు' రోజుకో సహకార బ్యాంకు దివాళా తీస్తున్న నేపథ్యంలో ప్రచురించడం సందర్భోచితంగా వుంది. పుట్టగొడుగుల్లా ఇలాంటి అర్బన్ సహకార బ్యాంకులు పుట్టకుండా ప్రభుత్వం ఒకచట్టం తేవాలి.

- బట్టా రామకృష్ణ, సౌత్‌మోపూరు, నెల్లూరు జిల్లా

ముస్లిం తల్లుల హృదయవేదన కళ్ళకు కట్టింది

మార్చి 10వ తేదీ సంచికలో ప్రచురించిన 'దావా' కథలో రచయిత ముస్లిం తల్లుల హృదయ వేదనను చక్కగా చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ దేశంలో మైనార్టీలు ద్వితీయ శ్రేణి పౌరులగానే గాక దిక్కూ మొక్కూలేని అనాధలుగా మార్చబడుతున్నారు.

- ఎ.జి.యతిరాజులు, చిత్తూరు

అలరించిన అదాలత్ కథలు

10వ తేదీ సంచికలో అదాలత్ కథలు శీర్షికన ప్రచురించిన 'ప్రేమ లేని పెళ్ళి' మమ్మల్ని ఎంతో అలరించింది. రచయితకు అభినందనలు. అలాగే టూరిస్ట్ గైడ్ శీర్షికలో ప్రచురించిన శ్రీకాళహస్తీశ్వరాలయంలోని శిల్ప సంపద గురించి రచయిత చక్కగా వివరించారు.

- డా॥ ఎస్.సి.రావు, ఆదిలక్ష్మి, శ్రీదేవి, బొబ్బిలి, విజయనగరం జిల్లా